ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 39 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 14 మంది మావోయిస్టులు లొంగుబాటు



## తెలంగాణ పోలీస్..భేష్ !

### డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీలకు సీఎం అభినందనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్):** పోలీసింగ్‌లో తెలంగాణ పోలీసులు దేశంలోనే ప్ర?థమ స్థానం సంపాదించుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. గురువారం పోలీసు ఉన్నతాధికారులు సీఎం రేవంత్‌ను కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కలిసి ఇండియా జస్టిస్ నివేదిక పూర్తి వివరాలను అందచేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఇది తెలంగాణ పోలీసుల సమష్టి విజయమని, మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలోని ప్రతి పోలీసు యూనిట్‌లో పది మంది మహిళలకన్నా ఎక్కువున్న చోట సహస్ కమిటీలు ఏర్పాటు చేయాలని డీజీపీ జితేందర్ సూచించారు. తెలంగాణ మహిళా భద్రతా విభాగం

TELANGANA STATE POLICE
Duty Honour Compassion

## 3 బ్యారేజీలు ప్రమాదంలోనే!

- -మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల యథాతథంగా పనికిరావు
- -నష్టం విస్తృతం.. సమగ్ర పునరుద్ధరణ, రీడిజైన్ చేయాల్సిందే
- -జియో ఫిజికల్ పరీక్షలు చేయకుండానే నిర్మించారు
- -మేడిగడ్డలో ఏడో బ్లాకును పూర్తిగా తొలగించాలి
- -కుంగడానికి ప్రధాన కారణం నిర్మాణ, నాణ్యతా లోపాలే
- -సీకెంట్ పైల్స్ అమరిక సరిగాలేకే ఇసుక జారింది
- -భూ పరీక్షలు లేకుండానే అన్నారం, సుందిళ్ల స్థలాల మార్పు
- -జాతీయ డ్యామ్ రక్షణ అథారిటీ నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు పెను ప్రమాదంలో ఉన్నాయని జాతీయ ఆనకట్టల రక్షణ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) స్పష్టం చేసింది. ఇక ఆ బ్యారేజీలు యథాతథంగా నిరుపయోగమే అన్న రీతిలో నివేదికలోని అంశాలున్నాయి. ఈ బ్యారేజీలకు జరిగిన విస్తృత, పెను నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని...సమగ్ర పునర్‌నిర్మాణం, రీడిజైన్ చేయాలని పేర్కొంది. నిర్మాణ లోపాలు, డిజైన్ లోపాలు, నాణ్యత తనిఖీ లేకపోవడం, నీటి ఒత్తిడి ఎంత అన్నదానిపై తప్పుడు అంచనాలు... అన్నీ కలిసి సీకెంట్ ఫైల్స్ కూలిపోవడం, బ్యారేజ్ ఎగువ, దిగువల్లో రంధ్రాలు పడ్డాయని తేల్చింది. మూడు బ్యారేజీలకు విస్తృత, పెను నష్టం జరిగిందని పేర్కొంది. ఈ నష్టం ఇక్కడితోనే ఆగదని,





## ఖాళీ అవుతున్న కశ్మీరం

### విమానాల్లో 6 గంటల్లోనే.. 3,337 మంది పర్యాటకులు వెనక్కి!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: దారుణ ఉగ్రదాడి నేపథ్యంలో కశ్మీర్‌లోని పర్యాటక స్థలాలన్నీ ఖాళీ అవుతున్నాయి. వివిధ ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన వేలాది మంది పర్యాటకులు భయంతో వెనుదిరుగుతున్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత కేవలం ఆరు గంటల్లోనే 3,337 మంది విమానాల్లో శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. రద్దీ దృష్ట్యా అదనపు విమానాలను అందుబాటులోకి తెచ్చామని, విమానాశ్రయంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించామని తెలిపారు. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించామని, అన్ని సంస్థలు ఇప్పటికే టికెట్ల క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ చార్జీలను రద్దు చేశాయని వివరించారు.



## ఉగ్రవాద బాధితులకు అండగా ఉంటాం


### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు అసువులు బాశారు. ఈ దాడిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ సచివాలయంలో నేడు జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## ఒకే బైక్ పై నలుగురు


### మృత్యు కాటుకు ఇద్దరు బలి



## నిఘా వర్గాలు హెచ్చరించినా

### భద్రతా దళాల వైఫల్యం వల్లే ఉగ్రదాడి జరిగిందంటున్న విశ్వసనీయ వర్గాలు

### సైనికుల దుస్తుల్లో వచ్చి 70 రౌండ్ల కాల్పులు.. ప్రాథమిక దర్యాప్తులో వెల్లడి



## ఉత్తమ పంచాయతీగా మాల్

### ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పంచాయతీ కార్యదర్శి



# 3 బ్యారేజీలు ప్రమాదంలోనే!

నీటి ఒత్తిడి ఎక్కువైతే మొత్తం పూర్తి బ్యారేజీలకే ప్రమాదమని పేర్కొంది. మూడు బ్యారేజీల్లోని ప్రతి ఒక్కటి ఈ ప్రమాదపుటంచులో ఉంటాయని తెలిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు దెబ్బతిన్న నేపథ్యంలో ఏం చేయాలన్న దానిపై ఎన్‌డీఎసఏను నివేదిక ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోరిన సంగతి తెలిసిందే. పలు పరీక్షలు చేసిన అనంతరం, దాదాపు 14 నెలల అధ్యయనం తర్వాత ఎన్‌డీఎసఏ తన నివేదికను గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిశాంతికుమారికి పంపించింది. నివేదికలో అనేక కీలక సిఫార్సులు చేసింది. సమగ్ర పునర్ నిర్మాణ డిజైన్ చేయాలని, జియో ఫిజికల్ పరీక్షలు, జియో టెక్నికల్ పరీక్షలు చేసి, ఆధునిక హైడ్రాలిక్ నమూనా లు(నీటి ప్రవాహ ఒత్తిడికి సంబంధించిన నమూనాలు)ను ఉపయోగించి ఈ పునర్ నిర్మాణ రీడిజైన్ చేయాలని చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు స్థిరత్వం, స్థితిస్థాపకతను నిర్ధారించేందుకు... అన్ని విభాగాల మధ్య సహకారం చాలా కీలకమని స్పష్టం చేసింది. నిర్మాణ సమయంలో నాణ్యతను తనిఖీ చేసే మంచి వ్యవస్థ లేదని, ప్రత్యేకించి కటాఫ్ గోడలు నీటి ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించలేదని తెలిపింది. ర్యాఫ్ట్‌కు, కటాఫ్ వాల్స్‌కు నేరుగా సంబంధం ఉందని చెప్పింది. బ్యారేజీలు దెబ్బతినడానికి ఈ రెండూ ప్రధాన కారణాలని తెలిపింది. బ్యారేజీపై అదే ఒత్తిడి పడితే మొత్తం బ్యారేజీ అంతా ప్రమాదంలో పడుతుందని వెల్లడించింది. మిగతా రెండు బ్యారేజీల పరిస్థితి కూడా అదే విధంగా ఉన్నట్లు తెలిపింది.

కటాఫ్ గోడల్లో రంధ్రాలు...మిగతా బ్లాక్‌లకు ప్రమాదమే

“మేడిగడ్డ బ్యారేజీ ఎగువ భాగంలో 20–21 పియర్స్ దగ్గర, దిగువ భాగంలో 7వ పియర్ దగ్గర భారీ రంధ్రాలు పడ్డాయి. బ్యారేజీ కటాఫ్ గోడల్లో ఇంకా కనిపించని అదనపు రంధ్రాలు ఉండి ఉండొచ్చు. ప్రాజెక్టు ఖాళీగా ఉంది కాబట్టి ఇప్పుడు అవి బయటపడవు. ఒకసారి నీళ్లతో నిండితే అవన్నీ బయటపడతాయి. అప్పుడు బ్యారేజీలోని అన్ని బ్లాకులూ ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది. దీనిపై లోతుగా అధ్యయనం చేయాలి’ అని నివేదికలో పేర్కొన్నారు.

మేడిగడ్డ ఎందుకు కుంగిందంటే

మేడిగడ్డలో బ్లాక్ 7 కుంగడానికి, ర్యాఫ్ట్ కింద పెద్ద గుంతలు ఏర్పడటానికి అక్కడున్న మట్టి నీటి ఒత్తిడికి కొట్టుకుపోవడమే కారణమని నివేదిక తెలిపింది. పియర్ కుంగడానికి అక్కడున్న గేటు ఎత్తడం, నీరు రావడం కారణం కాదని తేల్చింది. 7వ బ్లాక్ గేట్లు అసలు పెద్దగా ఎత్తిందే లేదని, అక్కడి రికార్డుల్లోఈ విషయం నమోదై ఉందని గుర్తు చేసింది. గేట్ల నుంచి వచ్చిన నీరే కారణమై ఉంటే 6, 7 బ్లాకుల్లోని పియర్లు కూడా కుంగిపోయేవని చెప్పింది. ఏడో బ్లాక్‌లోని గేట్ల కంటే ఆరో బ్లాక్ గేట్లనే ఎక్కువసార్లు తెరిచారని ప్రస్తావించింది. గేట్లను ఎత్తి నీళ్లు వదలడం వల్ల సీకెంట్ పైల్స్ కుంగలేదని స్పష్టం చేసింది. నీళ్లు పడడం, సీకెంట్ పైల్ కుంగిపోవడం రెండూ సంబంధం లేని రెండు అంశాలని తేల్చిచెప్పింది.

బ్లాక్ 7 కుంగడానికి ప్రధాన కారణం నాణ్యతా లోపమేనని స్పష్టత ఇచ్చింది.

సీడబ్ల్యూసీ అనుమతి తీసుకున్నాకే మేడిగడ్డ ఏడో బ్లాకు పూర్తిగా నిరుపయోగంగా మారిందని, ఇవే రకమైన సమస్యలు మిగిలిన బ్లాకుల్లోనూ ఉన్నాయని నివేదిక పేర్కొంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందని వివరించింది. మూడు బ్యారేజీలు ప్రస్తుత స్థితిలో నిరుపయోగంగా మారాయని తేల్చింది. “అన్ని రకాల పరీక్షలు/అధ్యయనాలు చేశాక దీర్ఘకాలిక ప్రయోజనాల రీత్యా ఈ బ్యారేజీలను పునరుద్ధరణ చేపట్టాలి. ఈ బ్యారేజీల పునరుద్ధరణ కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసి, దీన్ని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) అనుమతులు తీసుకొని అమలు చేయాలి” అని ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీ తేల్చిచెప్పింది. ఈ పరిశోధనలు/అధ్యయనాల కోసం దేశంలోని ప్రతిష్ఠాత్మక సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించింది. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి నిర్మాణ, నిర్వహణ, డిజైన్ లోపాలే కారణమని స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ సమయంలో భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు చేయలేదని నివేదిక ప్రస్తావించింది. ఆ పరీక్షలు చేయకుండానే రెండు బ్యారేజీల నిర్మాణ ప్రాంతాలను మార్చారని ఆక్షేపించింది. 2016లో బ్యారేజీల నిర్మాణం ప్రారంభించగా, 2019లో పూర్తయిందని, పూర్తయిన రోజు నుంచి కుంగిపోయే దాకా ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్(ఓ అండ్ ఎం) పనులే చేయలేదని ప్రస్తావించింది. కనీసం బ్యారేజీలను ఏ విధంగా నిర్మించాలనే ప్రమాణాలకు సంబంధించిన వివరాలు కూడా లేవని తప్పుపట్టింది. ఏడో బ్లాకు కుంగుబాటుకు సీకెంట్ పైల్స్ అమరిక సరిగ్గా లేకపోవడమే కారణమని, బ్యారేజీల్లో నీటి నిల్వతో ఒత్తిడి పెరిగి, పిల్లర్ల కింది నుంచి ఇసుకంతా జారి, ఏడో బ్లాకు కుంగిందని వివరించింది. మేడిగడ్డలో భారీ వరదను నిర్వీర్యం చేసే వ్యవస్థలు లేవని తెలిపింది. గేట్ల నుంచి వేగంగా దూకే వరదలో తీవ్రమైన పీడనశక్తి ఉంటుందని, ఆ శక్తిని నిర్వీర్యం చేయడానికి దిగువన టెయిల్‌పాండ్‌ను డిజైన్‌లోనే ప్రతిపాదించ లేదని వెల్లడించింది. దీనివల్ల బ్యారేజీ దిగువభాగంలో రక్షణ వ్యవస్థలన్నీ దెబ్బతిని, బ్యారేజీ వైఫల్యం చెందిందని చెప్పింది. అన్నారం, సుందిళ్లలోనూ ఇదే పరిస్థితి ఉందని వెల్లడించింది. “నిరంతర వరదలు, బ్యారేజీ ర్యాఫ్ట్(పునాది) కింద రక్షణ కోసం ఇసుక మైనింగ్ జరుగకుండా కట్టడి చేయలేకపోవడం వల్ల సీపేజీల కట్టడి కోసం వినియోగించిన సీకెంట్ పైల్స్ వరకు గుంతలు విస్తరించాయి. దాంతో సీకెంట్ పైల్స్ దెబ్బతినడంతో ర్యాఫ్ట్ కింద నుంచి ఇసుక కొట్టుకుపోయి బుంగలు ఏర్పడ్డాయి” అని తెలిపింది. ఏడో బ్లాకు కుంగుబాటుకు ఇదే కారణమని గుర్తు చేసింది. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి సరైన కారణాలు తెలుసుకోవడానికి జియో ఫిజికల్/జియో టెక్నికల్ పరీక్షలు చేయాల్సి ఉందని, గ్రౌటింగ్ చేయడంతో వాస్తవాలు తెలుసుకోలేక పోయామని చెప్పింది. మేడిగడ్డ బ్యారేజీలోని కుంగిన బ్లాకు–7 అంతా తొలగించాలని సిఫారసు చేసింది.

పరీక్షలు లేకుండానే అన్నారం, సుందిళ్ల స్థలాల మార్పు

“బ్యారేజీల నిర్మాణం చేయడానికి నిర్మాణ ప్రదేశాల్లో భూసారం తెలుసుకోవడానికి తగిన పరీక్షలు చేయాలి. అయితే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఒకచోట ప్రతిపాదించి, మరో చోటికి మార్చారు. ఈక్రమంలో భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు చేయకుండానే నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్టుల డీపీఆర్‌కు అనుమతి రాకముందే నిర్మాణం చేపట్టారు” అని నివేదిక ఆక్షేపించింది.

వానాకాలానికి ముందు, తర్వాత రిపోర్టుల్లేవు

“జాతీయ ఆనకట్టల భద్రత చట్టం–2021 ప్రకారం వానాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయనే దాన్ని పరిశీలించాలి. 2022 వరదల కన్నా ముందు, తర్వాత బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయనే దాన్ని పరిశీలించలేదు. నిబంధనల ప్రకారం ఈ రిపోర్టులు తయారుచేసే బాధ్యత డ్యామ్ ఓనర్‌దే(మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల చీఫ్ ఇంజనీర్). అయితే డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం బ్యారేజీలను పరిశీలించనే లేదు. మూడు బ్యారేజీల్లోనూ హైడ్రో మెకానికల్ లోపాలున్నాయి” అని నివేదిక గుర్తు చేసింది.

ఏడో బ్లాకునంతా తొలగించాల్సిందే

మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకును పూర్తిగా తొలగించాల్సిందేనని ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. డిజైన్, నిర్మాణ లోపాలతో ఈ బ్లాకు నిరుపయోగంగా మారిందని తేల్చింది. బ్యారేజీల వైఫల్యానికి ప్రధాన కారణాలు.

భీకర వరదను తట్టుకునే/నిర్వీర్యం చేసే ఏర్పాట్లు బ్యారేజీల దిగువ భాగంలో లేవు.
బ్యారేజీల రేడియల్ గేట్లు సరిగ్గా లేవు. దీనివల్ల హైడ్రాలిక్ జంప్‌లు చోటు చేసుకున్నాయి.

బ్యారేజీ నిర్మాణంలో షీట్‌పైల్స్ వినియోగించాలి. సీకెంట్ పైల్స్ వాడారు. సరైన అమరిక లేకపోవడంతో వీటిలో నుంచి నీరు జారి... క్రమంగా పిల్లర్ల కింది నుంచి ఇసుక జారి, బ్యారేజీ కుంగింది.
బ్యారేజీల నిర్మాణ ప్రదేశాల్లో భూభౌతిక(జియో ఫిజికల్), భూసాంకేతిక(జియో టెక్నికల్) పరీక్షలు చేయలేదు.
మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గల కారణాలు సమగ్రంగా విశ్లేషణ చేయడానికి బోర్‌హోల్స్ వేసి, సమగ్రంగా వివరాలు సేకరించాల్సి ఉండగా... గ్రౌటింగ్ చేయడంతో వాస్తవాలు వెలుగులోకి రాలేదు.
ఫ 2019 నుంచి అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ భాగంలో సిమెంట్ కాంక్రీట్ బ్లాకులన్నీ చెల్లాచెదురు అవుతున్నాయి. 2020, 2021లో సీపేజీ కట్టడికి తాత్కాలికంగా చర్యలు తీసుకున్నా ఫలితం లేదు. సీపేజీలకు శాశ్వత పరిష్కారం చూపకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవడం విచారకరం.

# ఖాళీ అవుతున్న కశ్మీరం

మరోవైపు త్వరలో కశ్మీర్‌లో పర్యటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నవారు.. తమ ప్రయాణ టికెట్లు, హోటల్ బుకింగ్స్ వంటివి రద్దు చేసుకుంటున్నారు. ఉగ్రదాడి జరిగాక ఒక్క రోజులోనే జమ్మూకశ్మీర్‌కు 90 శాతం బుకింగ్స్ రద్దయినట్టు ఢిల్లీలోని ట్రావెల్స్ సంస్థలు చెబుతున్నాయి. మిగతావారు కూడా రద్దు చేయాలని కోరుతున్నారని ఢిల్లీ కన్నాట్‌ప్లేసలోని స్వాన్ ట్రావెలర్స్ సంస్థ నిర్వాహకుడు గౌరవ్ రాఠీ పేర్కొన్నారు. జమ్మూకు, వైష్ణోదేవి ఆలయం వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు కూడా పర్యాటకులు భయపడుతున్నారని స్వస్తిక్ ట్రావెల్స్ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఇక జమ్మూకశ్మీర్‌కు సంబంధించి ఎలాంటి కొత్త బుకింగ్స్ తీసుకోవద్దని శ్రీనగర్ ట్రావెల్ అసోసియేషన్ నుంచి సమాచారం వచ్చిందని ఏజే టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రతినిధి వెల్లడించారు.

ఆరేళ్లలో తొలిసారి బంద్..
ఉగ్రదాడిని నిరసిస్తూ జమ్మూకశ్మీర్‌లోని చాలా ప్రాంతాల్లో బుధవారం బంద్ పాటించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత బంద్ జరగడం ఇదే తొలిసారి. ముఖ్యంగా జమ్మూ నగరం, ఉధంపూర్, కత్రా, కథువా, సాంబ తదితర ప్రాంతాల్లో పూర్తిగా బంద్ పాటించారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు మూసివేశారు. సర్జికల్ స్ట్రైక్స్ తరహా దాడులతో ఉగ్రమూకల స్థావరాలపై దాడిచేసి పాకిస్థాన్‌కు బుద్ధిచెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే యుధ్‌వీర్ సేథీ డిమాండ్ చేశారు. ఇటీవల హమాస్ చేసిన దాడికి ప్రతిగా ఇజ్రాయెల్ విరుచుకుపడిన స్థాయిలో.. పాకిస్థాన్‌కు భారత్ సమాధానం ఇవ్వాలని జమ్మూకశ్మీర్ మాజీ డీజీపీ ఎస్‌పీ వైద్ పేర్కొన్నారు. మరోవైపు బనిహాల్, రాజౌరీ, పూంఛ్, దోడా తదితర ప్రాంతాల్లో జమ్మూకశ్మీర్ స్థానిక రాజకీయ పార్టీలు పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్, పలు ముస్లిం సంస్థలు కూడా ఉగ్రదాడిని నిరసిస్తూ ప్రదర్శనలు నిర్వహించాయి. ఇదిలా ఉండగా, పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ జమ్మూకశ్మీర్‌లోని పత్రికలు బుధవారం నాటి తమ సంచికల మొదటి పేజీలను నలుపు రంగుతో నింపేశాయి. ముష్కర దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారంటూ నివాళి అర్పించాయి. కాగా, పర్యాటకులపై దాడికి పాల్పడినవారు మానవత్వం లేని జంతువులని, బాధితుల కుటుంబాలకు సానుభూతి ప్రకటిస్తున్నామని నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.

కశ్మీర్‌లో 80మంది తెలంగాణ టూరిస్టులు
మెదక్, ఏప్రిల్ 23: విహారయాత్ర కోసం కశ్మీర్‌కు వెళ్లిన 80 మంది తెలంగాణ టూరిస్టులు పహల్‌గామ్ ఉగ్రదాడితో బెంబేలెత్తిపోతున్నారు. ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఆంక్షలు కొనసాగుతుండటంతో తిరిగి వెనక్కి రావడం కష్టంగా ఉందంటూ మెదక్ ప్రాంతానికి చెందిన ఓ విలేకరి రాష్ట్ర కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంత్‌రావుకు వీడియోల ద్వారా సమాచారం అందించారు. మైనంపల్లి వెంటనే స్పందిస్తూ.. గతంలో కరీంనగర్ ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం జమ్మూకశ్మీర్ డీజీపీగా ఉన్న నళినీ ప్రభాత్‌తో మాట్లాడి టూరిస్టులను తిరిగి రప్పించేందుకు ఏర్పాట్లు చేయిస్తానని ధైర్యం చెప్పారు.

# నిఘా వర్గాలు హెచ్చరించినా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: పహల్గామ్‌లో ఉగ్రదాడి జరగబోతోందనే సమాచారం మన నిఘా వర్గాలకు కొద్దిరోజుల క్రితమే తెలిసిందా? “ఒక టెర్రర్ గ్రూప్ స్థానికేతరులపై (కశ్మీర్‌కు వచ్చే పర్యాటకులపై) దాడికి ప్రణాళికలు రచిస్తోంది” అంటూ నిఘావర్గాలు అప్రమత్తం చేశాయా? అయినా భద్రతా సంస్థలు పట్టించుకోకపోవడం వల్లే ఇంతమంది చనిపోయారా? అంటే.. విశ్వసనీయ వర్గాలు ఈ ప్రశ్నలు ఔననే సమాధానమే ఇస్తున్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు (పీవోకే) చెందిన ఒక ఉగ్రవాది.. ఈ దాడికి సంబంధించి సూచనప్రాయ వ్యాఖ్యలు చేశాడని, తాము ఆ సమాచారాన్ని అందించినా భద్రతా దళాలు వాటిని పట్టించుకోలేదని ఆ వర్గాలు చెబుతున్నాయి. ఈ దాడికి వ్యూహరచన మొత్తం పీవోకే, పాక్‌కు చెందిన అంతర్జాతీయ హ్యాండ్లర్లు చేశారని.. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులకు రియల్‌టైమ్‌లో ఎప్పుడేం చేయాలో ఆదేశాలు ఇచ్చారని, ఏయే ప్రాంతాల్లో భద్రతా దళాల సంఖ్య తక్కువగా, పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుందో సమగ్ర సమాచారం అందించారని ఆ వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాదులకు ఆయుధాల వినియోగంలో సమగ్ర శిక్షణ ఇచ్చారని తెలిపాయి.
వారి హెల్మెట్లపై కెమెరాలున్నాయని.. దాడి ఘటనలను చిత్రీకరించి, సూత్రధారులకు పంపేందుకే వాటిని వినియోగించారని పేర్కొన్నాయి. అయితే, పహల్గాంలో ఉగ్రదాడి విషయంలో భద్రతా సంస్థల వైఫల్యం నిజమేగానీ.. పూర్తిగా విఫలమయ్యాయని చెప్పలేమని కర్ణాటకకు చెందిన రక్షణ రంగ వ్యవహారాల విశ్లేషకుడు గిరీశ్ లింగన్న అభిప్రాయపడ్డారు. దాడికి ముందు ఆ పరిసర ప్రాంతాల్లో ఉగ్రవాదులు రెక్కీ నిర్వహించిన విషయం, వారి అనుమానాస్పద కదలికల గురించి నిఘా వర్గాలకు సమాచారం ఉన్నట్టుగా తెలుస్తోందని.. కానీ, ఏ సమయంలో దాడి జరగబోతోంది? ఏ స్థాయిలో జరగబోతోందనే అంశంపై పూర్తి సమాచారం లేనందునే భద్రతా దళాలు సరిగ్గా స్పందించలేకపోయాయని ఆయన వివరించారు. దాడి జరిగిన వెంటనే మాత్రం భద్రతా దళాలు వేగంగా స్పందించాయని, మన దళాల సన్నద్ధత సామర్థ్యాన్ని ఇది సూచిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకోవాలని.. పర్యాటకులు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో మరింత మెరుగైన రియల్–టైమ్ సర్వైలెన్స్ ఏర్పాట్లు చేయాలని, కేంద్ర, రాష్ట్ర భద్రతా సంస్థల మధ్య బలమైన సమన్వయం ఉండాలని, ప్రత్యేకించి కశ్మీర్‌లో పర్యాటక ప్రదేశాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఉగ్రవాద నిరోధక చర్యల్లో భాగంగా అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించాలని, అంతర్జాతీయ మద్దతు.. మరీ ముఖ్యంగా అమెరికా మద్దతు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

అచ్చం సైనికుల్లా..
పహల్గాంలో పర్యాటకులపై దాడి జరిపిన ఉగ్రవాదులు సైనికుల యూనిఫారాలు, అమెరికన్ మేడ్ ఎం4 కార్బైన్ అసాల్ట్ రైఫిళ్లు, ఏకే–47లు ధరించి వచ్చి.. దాదాపు 70 రౌండ్ల కాల్పులు జరిపినట్టు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఆ ప్రాంతాన్ని జల్లెడపట్టిన దర్యాప్తు అధికారులు.. మంగళవారం సాయంత్రానికి 50 నుంచి 70 దాకా యూజ్డ్ క్యాట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా... ఈ దాడికి సంబంధించిన దర్యాప్తు బాధ్యతను జమ్ముకశ్మీర్ పోలీసుల నుంచి జాతీయ దర్యాప్తు సంస్థకు (ఎన్ఐఏ) అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.




# తెలంగాణ పోలీస్..భేష్ !

ఆధ్వర్యంలో ఈ కమిటీలు పనిచేయాలన్నారు. డీజీపీ కార్యాలయంలో సహస్ కమిటీల రెండు రోజుల సదస్సును గురువారం డీజీపీ ప్రారంభించి మాట్లాడారు. మహిళా సిబ్బంది నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు స్వీకరించి న్యాయబద్ధంగా, వేగంగా పరిష్కరించాలని సూచించారు.
పోలీసు కుటుంబాల నుంచి సివిల్స్‌కు ముగ్గురి ఎంపిక

పోలీసు సిబ్బంది కుటుంబాల నుంచి సివిల్స్‌కు ఎంపికైన ముగ్గురిని డీజీపీ జితేందర్ అభినందించారు. డీజీపీ కార్యాలయంలో గురువారం వారిని సత్కరించారు. డిచ్‌పల్లి హెడ్ కానిస్టేబుల్ గోవింద్ కుమారుడు సాయి చైతన్య సివిల్స్‌లో 68వ ర్యాంకు, డీజీపీ కార్యాలయంలో డీఎస్పీగా పనిచేస్తున్న వేణుగోపాల్ కుమారుడు కౌశిక్ నర్సింహ 225వ ర్యాంకు, అసెంబ్లీలో చీఫ్ మార్షల్‌గా పనిచేస్తున్న కరుణాకర్ కుమారుడు టి.సూర్యతేజ 779వ ర్యాంకు సాధించారు.

# ఉత్తమ పంచాయతీగా మాల్

**యాచారం, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్):**
ప్రధాని మోదీ చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా మాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వైవీ రాజు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును అందుకున్నారు. బిహార్‌లోని మదుబన్ నగరంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద ఎంపికైన ఉత్తమ గ్రామా ల కార్యదర్శులకు అవార్డులను ప్రదానం చేశారు. అవార్డుతో పాటు కోటి రూపాయల నగదు బహుమతి గ్రామానికి అందనుంది.

గత నెలలో కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించింది. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్న అధికారులను అభినందించి, గ్రామాన్ని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. మాల్ గ్రామానికి అవార్డు రావడం తమపై మరింత బాధ్యతను పెంచిందని ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రాజు అన్నారు. వీరి వెంట డీఎల్‌పీవో సాధన ఉన్నారు.

# ఉగ్రవాద బాధితులకు అండగా ఉంటాం

ఇదిఇలాఉంటే ఉగ్రదాడికి నిరసనగా ఇవాళ(గురువారం) సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీ చేపట్టనున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ తీయనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొననున్నారు.

## ఒకే బైక్ పై నలుగురు

కొత్తగూడెం, ఏప్రిల్ 24(అక్షరం న్యూస్):
తల్లిదండ్రుల పెళ్లిరోజునే ఆ ఇంట్లో మృత్యువుతాండవం చేస్తుందని వారు గమనించలేకపోయిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో జరిగింది.

వివరాల్లోకి వెళితే మండలంలోని పోగులపల్లి గ్రామానికి చెందిన గువ్వ దొరబాబు–కవిత ల కుమారుడు గువ్వ ప్రేమ్ అలాగే అదే గ్రామానికి చెందిన జూల యాక సాయిలు–ఉమా ల కుమారుడు జుల కార్తీక్ తమ తల్లిదండ్రుల వివాహ వార్షికోత్సవం జరపాలని దుర్గారం (లక్ష్మీపురం) గ్రామానికి చెందిన తమ బంధువులైన జంగ నవ్య 16 సం,రాలు, (ఇంటర్ మొదటి సంవత్సరం), జంగ మౌనిక 17 సం,, రాలు, ఇంటర్ (ద్వితీయ సంవత్సరము) అనుకోని%ా%. నవ్య, మౌనిక, కార్తీక్, ప్రేమ్ లు బుధవారం రాత్రి ఒకే బండి పై ఈ నలుగురు వస్తున్న క్రమంలో పెగడపల్లి, కొత్తపల్లి మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న ట్రాలీకి బలంగా ఢీకొనడంతో నవ్య, మౌనికలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు.

వారితోపాటు జూల కార్తీక్, గువ్వా ప్రేమ్ అపస్మారక స్థితిలో ఉండటంతో చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. గువ్వా ప్రేమ్ చికిత్స పొందుతూ గురువారం రోజున తెల్లవారుజామున మృతి చెందాడు. జూల కార్తీక్ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. నవ్య,మౌనిక, ప్రేమ్ మరణించడంతో మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల తల్లిదండ్రుల పిర్యాదు మేరకు సంబంధిత బాధితుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కుశకుమార్ తెలిపారు.

# 14 మంది మావోయిస్టులు లొంగుబాటు

హన్మకొండ : మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో గురువారం మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 14 మంది మావోయిస్టులు లొంగుపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు కాగా 12మంది మిలీషియన్ సభ్యులు. వీరిలో 13 మంది ఛత్తీస్‌గఢ్, ఒకరు తెలంగాణకు చెందినవారు ఉన్నారు. లొంగిపోయిన వారికి రూ.25వేల చొప్పున రివార్డు అందజేశారు. అలాగే కర్రెగుట్ట ఆపరేషన్‌కు తెలంగాణ పోలీసుల ప్రమేయం లేదని ఐజీ తెలిపారు.కాగా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు దండకారణ్యంలో యుద్ధమేఘాలు అలముకున్నాయి. వేల సంఖ్యలో భద్రత దళాలు కర్రెగుట్టలను చుట్టుముట్టాయి. ఈ ఆపరేషన్‌లో వాయుసేన వేగాన్ని పెంచింది.. ఆపరేషన్ ‘కగార్’ పోరు తుది దశకు చేరుకునే పరిస్థితులు నెలకొన్నాయి.. సెర్చింగ్ ఆపరేషన్ నిలిపివేయాలంటూ మావోయిస్టు పార్టీ నేతలు రాసిన లేఖను కేంద్రం కొట్టిపడేసినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం మావోయిస్టులు, భద్రత దళాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్లు సమాచారం.

## కొత్త సీఎస్ ఎవరు? పోటీపడుతున్న పలువురు సీనియర్లు

తెలంగాణ ప్రభుత్వ కొత్త చీఫ్ సెక్రటరీ ఎవరనేదానిపై ఐఏఎస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కొత్త సీఎస్? పరిశీలనలో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయనున్నారు. శాంతికుమారి స్థానంలో కొత్త సీఎస్? ఎవరు వస్తారన్నది అందరిలోనూ ఆసక్తి రేపుతోంది.

సీనియర్ ఐఏఎస్‌ల ప్రయత్నాలు..
స్పెషల్ సీఎస్‌లుగా ఉన్నవారిలో కొందరు ఐఏఎస్ ఆఫీసర్లు ఇప్పటి నుంచే చీఫ్? సెక్రెటరీ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. సీనియర్? ఐఏఎస్?లతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించిన ఉన్నతాధికారులు కూడా ఈ ఉన్నత పదవి కోసం పోటీ పడుతున్నట్టు సమాచారం. ఈ రేసులో జయేశ్ రంజన్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, శశాంక్? గోయల్? ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం అందుతోంది. సీనియర్? ఐఏఎస్? ఆఫీసర్?? శాంతికుమారి బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలో సీఎస్?గా నియమితులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్?ఎస్? ఓడిపోయి.. కాంగ్రెస్? అధికారంలోకి రావడంతో ఆమెను మారుస్తారనే ప్రచారం జరిగింది. అయితే.. రేవంత్? ప్రభుత్వం ఎలాంటి మార్పు లేకుండా.. శాంతి కుమారినే చీఫ్? సెక్రటరీగా కంటిన్యూ చేస్తూ వస్తోంది.

రామకృష్ణారావు, జయేశ్?రంజన్? పేర్లు..
కాగా, 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన రామకృష్ణారావు ఈ ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్? స్పెషల్? సీఎస్?గా ఆయన కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండగా, ప్రభుత్వానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు పేరుంది. దీంతో రామకృష్ణారావు వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రీస్? స్పెషల్? సీఎస్?గా కొనసాగుతున్నారు. ఈయన పేరు కూడా సీఎస్? రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది.

# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025,

## అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం ప్రజలకు న్యాయం జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)**

మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో గురువారం భూభారతి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ వేణు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ బొద్దుల గంగయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారత్ ఆర్ ఓ ఆర్ చట్టం 2025 తో భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక అని భూ భారతి నూతన ఆర్వోఆర్ - 2025, చట్టంన్నారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 25 రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు

పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు, గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం

క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని జీపిఓ గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిని పాతాళ లోకానికి తొక్కేద్దామని చెప్పారని చెప్పినది



చెప్పినట్టుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని. గత ప్రభుత్వానికి ఏ చిన్న భూ సమస్య వచ్చిన అధికారుల చేతుల ఉండేది కాదని ఆ సమస్య పరిష్కరించడం కోసం కోట్ల చుట్టు తిరిగేవారని. ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా నేరుగా అధికారులకే అధికారం ఇవ్వడం జరిగిందని దీంతో ప్రజలందరికీ రైతులకు అన్నారు. ధరణి పుట్టింది కామారెడ్డి భూముల కోసమని దాన్ని మొత్తం రాష్ట్రమంతా వర్తింప చేశారని ఎక్కడ ఎలాంటి పెండింగ్ ఉన్నాయో ఆ భూములు కొల్లగొట్టడానికి ఈ ధరణి తెచ్చారని అన్నారు అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేవిధంగా రైతులకు ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ఒక గింజ కటింగ్ లేకుండా పంపిస్తున్నామని అదేవిధంగా వడ్లు కొనుగోలు చేసిన తర్వాత త్వరగా తిన రైతుల అకౌంట్ డబ్బులు వేయిస్తున్న ఘనత మన జిల్లా కలెక్టర్ కె దక్కుతుందని అన్నారు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు గెలవకుండా అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష ఎమ్మెల్యే విజయ రమణారావు అదరపు కలెక్టర్ డి వేణు రెవిన్యూ డివిజనల్ అధికారి బొద్దుల గంగయ్య తాసిల్దార్ సునీత డిప్యూటీ తాసిల్దార్ బాలసాని అనిల్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ గౌతమ్. ఎంపీడీవో టీ తిరుపతి ఎంపీఓ మహమ్మద్ షబ్బీర్ భాష ఫ్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి జూనియర్ రికార్డు అసిస్టెంట్ అనిల్ కుమార్ ఎంఈఓ వై రమేష్ మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు మహిళలు పాల్గొన్నారు

# సాయి మందిరంలో అన్నదానానికి 75 వేల రూపాయలు విరాళం



**భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ :**

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరానికి గురువారం నాడు 75 వేల రూపాయలు విరాళాలు ఇద్దరు భక్తులు అందజేశారు. ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన హారతి జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేశారు. భద్రాచల వాస్తవ్యులు మల్లాది శారదా దేవి వారి కుమారుడు కోడలు మల్లాది రవీంద్రనాథ్, సుశీల బాబా ఆలయంలో జరుగు శాశ్వత అన్నదానానికి 50వేల రూపాయలు విరాళాన్ని ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ కు అందజేశారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు- 2 కొమ్మనాపల్లి వెంకటరమణ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.
ఆరోగ్యరీత్యా దాత గుడికి రాలేకపోవడంతో కమిటీ సభ్యులే వారి ఇంటికి వెళ్లి వారిని శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటో, ప్రసాదం అంద చేశారు. గురువారం బాబా ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి మందరపు భాస్కర్ రావు సతీమణి బేబీ 25వేల రూపాయలు విరాళాన్ని ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావుకు అందజేశారు. గురువారం 1000 మంది భక్తులకు ఆలయ కమిటీ దాతలు అందించిన విరాళాలతో వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిగతా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం ముత్యాలమ్మ దేవాలయానికి గొంగడి త్రిష 2 లక్షలు వితరణ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 24/ అక్షరం న్యూస్ :**

పురుషోత్త పట్నం గ్రామంలో గ్రామదేవతల ఆలయాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి 2 లక్షల రూపాయలను వితరణగా ఇవ్వడం జరిగింది. గొంగడి త్రిష తన తాతగారైన కేతిరెడ్డి గురువారెడ్డి పేరు మీద ముత్యాలమ్మ గుడి ఉన్నది కావున వాళ్ల తాత పేరు నిలబడటం కోసం తన తండ్రి గొంగడి రామిరెడ్డి సహాయంతో తన అన్న గొంగడి వెంకటరామిరెడ్డి చేతుల మీదగా ముత్యాలమ్మ దేవాలయం ఎదురుగా ఊరి పెద్దలకి 2 లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. క్రికెట్ రంగం లో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రక్యాతులు తెచ్చుకున్నా సొంత ఊరు పట్ల తనకు ఉన్న అభిమానానికి పురుషోత్తపట్నం గ్రామ ప్రజలు. పురప్రముఖులు ఈ సందర్భంగా గొంగడి త్రిష ను,తండ్రి గొంగడి రామిరెడ్డి ని అభినందించారు. పురుషోత్తపట్నంలోని గ్రామదేవతల ఆలయాల పునర్వ్యవస్థీకరణలో ఈరోజు సంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సంరక్షణ కార్యక్రమంలో పురుషోత్తపట్నం లోని గుడి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, పురుషోత్తపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంచినీరు డ్రైనేజీ సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తాం...

**అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు ఇవ్వాలి.**
**సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలు, కుండలతో నిరసన.**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.**








**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 24 / అక్షరం న్యూస్ - :**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో మంచినీరు, డ్రైనేజీ, కోతుల, కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ హెచ్చరించారు. మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు విడుదల చేయాలని ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక సింగరేణి హెడ్ ఆఫీస్ పార్కు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలు కుండలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో సిపిఎం సర్వే నిర్వహించిందని ఇందులో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. ప్రధానంగా మంచినీళ్ళ సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కిన్నెరసాని నీరు 15 రోజులకు ఒకసారి చుట్టం చూపున రావడంతో ఒక కిలోమీటర్ దూరం వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. వేసవికాలం వచ్చి ప్రజలు మంచినీళ్ల కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న మునిసిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. అన్ని రకాల అర్హతలు ఉండి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు చేసుకుంటే నేటికీ దరఖాస్తులు మంజూరు చేయకుండా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆయన ఆరోపించారు. కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటే అవి కరిచి గాయాల పాలవుతున్న మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ అధికారులకు ఇంటి పన్నులు వసూలు చేసి ఖజానా నింపుకోవడంలో ఉన్న ధ్యాస మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. గృహజ్యోతి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి కూడా జీరో కరెంట్ బిల్లు రావడం లేదని దీనినీ అధికారులు పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో ప్రజల దగ్గర దరఖాస్తులు తీసుకొని వార్డు సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారని కానీ నేటికీ లబ్ధిదారులను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులు రహస్యంగా లబ్ధిదారులు ఎంపిక చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అర్హులకు ఇల్లు కేటాయించుకున్న అన్యాయం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరిక చేశారు వార్డు సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక జరపాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన క్రమబద్ధీకరణ పట్టాల సమస్య పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ తమ రాజకీయ అధికారం కోసం ప్రచార కార్యక్రమంగా ఉపయోగించుకుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పట్టాల పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు క్రమబద్ధీకరణ పట్టాలు లేకపోవడం వలన ప్రభుత్వం పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిబంధన వలన ఇందిరమ్మ ఇంటి పథకానికి దూరం అవుతున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు...

**స్పందించిన మున్సిపల్ అధికారులు...**

సుమారు రెండు గంటల పాటు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడంతో మున్సిపల్ డి ఈ శ్రీనివాస్ మరియు మేనేజర్ ప్రసాద్ లు ధర్నా వద్దకు వచ్చి ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు తీసుకొని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
కిన్నెరసాని మంచినీటి సమస్య వారం రోజుల్లో పరిష్కారం చేసి ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లు గృహ జ్యోతి సమస్యను వ్యక్తుల వారీగా పరిశీలన చేసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తమ పరిధిలో లేకపోతే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న సందుకూరి లక్ష్మి నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్ ఆలేటి శ్రీను నాగకృష్ణ సీనియర్ నాయకులు కే హెచ్ ప్రసాద్ ఎన్ఎస్ రాజు కొలిపాక వెంకటేశ్వర్లు నాయకులు కుక్కల ముతేష్ శివ గిరి రమ రామ్ చరణ్ సాహేబి వెంకటేష్ మరియా తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం

**కొత్తగూడెంలో ఈనెల 25న శుక్రవారం జరిగే వక్ఫ్ బిల్లుపై నిరసన ర్యాలీ వాయిదా.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 24 / అక్షరం న్యూస్ -:**

ఉర్దూఘర్ లో గురువారం ముస్లిం జె ఏ సీ ఆధ్వర్యంలో కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యాజ్దని అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పహల్గమ్ ఉగ్రదాడిపై ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఇలాంటి విషాద సమయంలో వక్ఫ్ బిల్లుపై దేశవ్యాప్తంగా చేస్తున్న నిరసనలను కొద్ది రోజులు ఆపాలని ముస్లిం సమాజానికి తెలియజేశారు. పరిస్థితిని బట్టి ఆలిండియా ముస్లిం లా బోర్డు తేదీని ప్రకటిస్తుందని తెలిపారు. ఈ సమావేశం కార్యక్రమంలో జే ఏ సీ కోర్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఉమర్ యజ్దని, రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, జే ఏ సీ కో కన్వీనర్లు సయ్యద్ అన్వర్ అలీ, ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మహమ్మద్ అయుబ్, మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్,అబ్దుల్ రబ్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు కరీం పాషా, మహమ్మద్ జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలి ..

**తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా. ..**

**కలెక్టర్ సిసి , ఐసీడీఎస్ అధికారులకు వినతి పత్రం.**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 24 / అక్షరం న్యూస్ - :**

ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ ప్రైమరీ పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ మే నెల మొత్తం సెలవులు ఇచ్చి అతి చిన్న పిల్లలైనా వాడి కేంద్రాలకు ఇవ్వకపోవడం సరైనది కాదని పెద్ద పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు చిన్నపిల్లలు అంగన్వాడి కేంద్రాలకు ఎలా వస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బొగ్గు గనుల ప్రాంతం విపరీతమైనటువంటి ఎండలు ఇప్పటికే 43 డిగ్రీలకు పైగా ఎండలు కొడుతున్న పరిస్థితి ఉంది. పైగా అంగన్వాడీ కేంద్రాల్లో కరెంటు లేదు ఫ్యాన్లు లేవు సరైన సౌకర్యాలు అంగన్వాడీ కేంద్రాలు లేవు సరైనటువంటి మౌలిక వసతులు లేకుండా అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చేది యెట్లా అని ఆపేదెట్లాని అంగన్వాడీలు ఆందోళన చెందుతున్నారనీ అన్నారు. ఎండల తీవ్రత వల్ల. పిల్లలకు ఏమైనా జరిగితే ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు .తక్షణమే ప్రభుత్వం మే నెల మొత్తం టి హెచ్ ఆర్ ఇచ్చి టీచర్స్ హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కమిషనర్ కి మంత్రి సీతక్క కి వినతి పత్రాలు ఇచ్చామని వారు స్పందించకపోవడంతో గురువారం రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నా కార్యక్రమం చేపట్టామని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే మే నెల మొత్తం టీచర్ హెల్పర్ ఒకేసారి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రాష్ట్ర కమిటీ సభ్యులు విజయశీల అంగన్వాడి జిల్లా ఆఫీస్ బేరర్స్ కళావతి రాధా కుమారి మరియా రాజ్యలక్ష్మి హేమలత కృష్ణవేణి సావిత్రి లక్ష్మి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు

# పులి కనకదుర్గయ్యకు ఘన నివాళులు అర్పించిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /తల్లాడ (అక్షరంన్యూస్)**

లయన్స్ క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జునరావ్ తండ్రి పులి కనకదుర్గయ్య ఈరోజు ఉదయం ఆకస్మికంగా మరణించిన విషయం తెలుసుకొని ఆయన స్వగ్రామమైన రామచంద్రపురం లో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ లయన్స్ సభ్యులు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులు ను పరామర్శించారు నివాళులర్పించిన వారిలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కిషన్ రాయి సూతకాని జైపాల్ ముళ్ళపాటి సీతారాములు ఉండ్రు శ్యాంబాబు లగడపాటి ప్రభాకర్ రావు వనమా విశ్వేశ్వరరావు కట్టా కృష్ణ ర్జునరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి పెనుగొండ ఉపేందర్ రావు ఏడు నూతల బుచ్చి రామారావు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల అనంతరామయ్య ఏపూరి రాజారావు వెన్నపూస వీరారెడ్డి తదితరులు నివాళులర్పించారు.



# పెహల్గామ్ ఉగ్రదాడి అమానవీయం...

**అమాయక ప్రజలపై జరిగిన పాశవిక దాడిని ముక్తకంఠంతో ఖండించాలి..**
**జమ్మూ-కాశ్మీర్ ప్రజలకు భారత పౌరసమాజం అండగా ఉంటుంది...**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 24 / అక్షరం న్యూస్ - :**
జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదులు జరిగిన పాశవిక, పైశాచిక దాడి, మారణహోమం అమానవీయమని, ఈ దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ కందిస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని రామవరం ఆటో అడ్డాలో జరిగిన కార్మికుల సమావేశం సందర్భంగా ఉగ్రదాడిలో మృతి చెందినవారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై కాల్పులు జరిపి హత్య చేయడం అనాగరిక చర్యని ఈ దాడిని యావత్ భారత పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఉగ్రవాదులు కేవలం హిందువులని లక్ష్యంగా చేసుకొని కాల్చి చంపడం దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసేందుకేనని స్పష్టమవుతోందని, ఇది ముమ్మాటికీ పిరికిపంద ఛైర్యేనని స్పష్టం చేశారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపి దేశ సమైక్యతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దేశంలో కొందరు హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బంగడుపుకుంటుంటే ఉగ్రవాదులు దాన్ని ఆసరాగా చేసుకొని మత చిచ్చు పెడుతున్నారన్నారు. కొద్ది రోజులక్రితం పాక్ ఆర్మీచిఎఫ్ అదేవిధంగా ఉగ్ర లష్కరే తోయిబా చీఫ్ కమాండర్ పరోక్షంగా హెచ్చరించినా కేంద్రం నిర్లక్ష్యం చేయడంవల్ల ఉగ్రదాడి జరిగిందని ఆరోపించారు. జరిగిన ఉగ్రదాడి ఇంటిలిజెన్స్ వైఫల్యమా, భద్రతా సిబ్బంది నిర్లక్ష్యమా కేంద్రమే తేల్చుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ చెర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, డిమాండ్లు, మేడే ఉత్సవాలపై చర్చించారు. సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కంచర్ల జమలయ్య, మర్రి కృష్ణ, జలీల్, శ్రీనివాస్, హాబీబి, రాఫ్ఫ్య, ఆనందరావు, జంజర్ల శివ, బాషా, నాగుల్ మీరా, గుబ్బల శ్రీను, యూసుఫ్, జానీ, రవీందర్, సలీం, జిలాని, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడే సాక్షిగా సమస్యల పరిష్కారంకో ప్రతినబూనుదాం.

**సింగరేణి పరిరక్షణకు కార్మికవర్గం ఒక్కటవ్వాలి...**
**బొగ్గుగనులు, కార్మిక క్షేత్రాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలి..**
**వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, జి వీరాస్వామి.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 24 / అక్షరం న్యూస్ -**
: ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సాక్షిగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారంకోసం, కార్మికుల హక్కుల పరిరక్షణకోసం పోరాడతామని ప్రతినబూనాల్సిన అవసరం ఏర్పడిందని, భవిష్యత్తులో జరుగబోయే పోరాటాలకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్రకమిటీ కార్యదర్శి వంగవెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరాస్వామి పిలుపునిచ్చారు. 139వ మేడే సందర్భంగా యూనియన్ ప్రచురించిన డిమాండ్ల గోడ ప్రతిని గురువారం ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బొగ్గుగనుల ప్రారంభించాల్సిన అవసరం ఉందని, బొగ్గు వెలికితీత పనుల్లో ప్రేవేటి కార్మికులను నియమించే విధానాన్ని యూనియన్ వ్యతిరేకిస్తుందన్నారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణ, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 40వేల కోట్లను తక్షణమే తిరిగి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో మేడేను జరపాలని, బొగ్గుగనుల, ఉపరితల విభాగాల్లో మేడే జెండాలను ఆవిష్కరించాలను కోరారు. సమావేశంలో నాయకులు ఎస్వి రమణమూర్తి, మల్లయ్య, రాజేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.

**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**
**జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెంను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలు వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించకుండా ఉండేలా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో డ్రగ్స్, గంజాయి వినియోగం వల్లే కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యదార్థ సంఘటన ఆధారంగా వారి భవిష్యత్తుపై ఎటువంటి ప్రభావం చూపడుతుందో వీడియోల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలు ద్వారా అలవాటు మానిపించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదకద్రవ్యాలను అలవాటు పడిన పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్పోస్టుల ద్వారా నిరంతరనిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా అటవీశాఖ అధికారులు జిల్లాలో 50 శాతం పైగా అటవీ భూములు ఉన్నాయని, అడవిని నమ్ముకుని ఉన్న ఆదివాసి గిరిజనులకు అభివృద్ధి చెందేలా ఇప్ప, కరక్కాయ, వెలగా, ఉసిరి మరియు చింత మొక్కలను విస్తృతంగా నాటేలా అవగాహన చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు మెడికల్ షాపుల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్పెక్టర్కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచన విధానం, ఆలోచన శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు, రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో సికిల్ సెల్ ఎనీ మియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారికి రక్తం అవసరమవుతుందని, కాబట్టి పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శరత్, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కరంచంద్, ఎక్సైజ్ సీఐ జానయ్య, డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్, కొత్తగూడెం ఆర్ టి ఓ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద దాడులకు హైదరాబాద్ నగర వాసులూ బాధితులే !

**పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి**
**భారత ప్రభుత్వం కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటుంది**
**పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన తోటి భారతీయులకు భరోసానివ్వాలి**
**నిజాంపేట నిరసన దీక్షలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు**

ఉగ్రవాద దాడులకు హైదరాబాద్ నగర వాసులూ బాధితులేనని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె.నాగబాబు అన్నారు. ఉగ్ర దాడుల ప్రభావం, దాని పర్యవసానానికి సంబంధించి హైదరాబాద్ నగర వాసులకు అవగాహన, అనుభవం ఉన్నదన్నారు.గతంలో గోకుల్ చాట్, దిల్?సుఖ్?నగర్ తదితర ప్రాంతాల్లో జరిగిన దుశ్చర్యల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు ఇప్పటికీ రోదిస్తూనే ఉన్నారని, తీవ్ర గాయాలతో ఇబ్బంది పడుతున్న వారు ఎందరో ఇంకా అదే భయంతో కొట్టుమిట్టాడుతున్నారని నాగబాబు స్పష్టం చేశారు.జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ సంతాప దినాలు నిర్వహించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు కె.నాగబాబు గురువారం సాయంత్రం హైదరాబాద్ నిజాంపేట క్రాస్ రోడ్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ%౫% పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వెంటాడి మరీ కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటుందన్నారు. పార్టీలకతీతంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన తోటి భారతీయుల కుటుంబాలకు భరోసానివ్వాలని పిలుపునిచ్చారు.




# నిరుపేదల అంత్య క్రియలకు ఆర్థిక సహాయం



**చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)**
భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస గారి దివ్య ఆశీస్సులతో స్వామి వివేకానంద బోధనలు రచనల ప్రేరణతో మానవసేవే మాధవసేవ మాధవ సేవగా సర్వ ప్రాణిసేవ అనే నినాదంతో రామకృష్ణ సేవాసమితి చొప్పదండి ద్వారా నిర్వహిస్తున్నటువంటి నిరుపేదల అంత్యక్రియలలో బాంగంగా ఈరోజు అనగా తేది గురువారం రోజున చొప్పదండి మున్సిపాలిటీలోని రజక వాడలో నివాసం వుంటున్న చీకటి వెంకటి అనే ఒంటరి వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాగా సమీప బంధువులు అంత్యక్రియల ఆర్థిక సహాయం కొరకు రామకృష్ణ సేవాసమితి ని సంప్రదించగా తాళ్లపెల్లి గంగన్న(108 అంబులెన్స్ ) స్పందించి వారి కుటుంబసభ్యులకు కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, నిజానపురం చందు సమక్షంలో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, నిజానపురం చందు, రజక సంఘం సభ్యులు నిజనాపురం శంకర్ ( 108 అంబులెన్సు ) గంగన్న కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నూనె గింజల సాగు ను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 24 (అక్షరం న్యూస్)**
జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు.నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కాబట్టి నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ముష్కర దాడికి నిరసనగా ముస్లింల ర్యాలీ

తొర్రూర్ : కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ ను తలపించే పర్యాటక ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ తొర్రూర్ పట్టణంలో ముస్లిం నాయకులు, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేత పట్టుకొని ర్యాలీని మస్జిద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించారు.

అనంతరం అమరవీరుల స్థూపం చౌరస్తాలో ముస్లిం నాయకులు మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిపిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రశాంతంగా ఉండే ప్రాంతాల్లో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడడం ఎంతో విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీదు సదర్ కమిటీ అధ్యక్షుడు అలీమ్, కార్యదర్శి ఎండి మౌలానా, కోశాధికారి యూసఫ్, అమీర్, జలీలు, ఖలీల్, బషీర్, సైదులు, గౌస్ పాషా, గఫార్, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి తో రైతులకు న్యాయం జరుగుతుంది

**సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం.**
**-భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం.**
**-మంత్రి పొన్నం ప్రభాకర్.**

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 24(అక్షరం న్యూస్ )**





భూభారతి తో రైతులకు న్యాయం జరుగుతుందని సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తీసుకొచ్చామని బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) శుభం గార్డెన్స్ లో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై రైతు అవగాహన సదస్సు కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ భూములకు సంబంధించి ఈ ప్రభుత్వంలో రక్షణగా, ఎలాంటి వివాదాలు జరగకుండా ఈ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుందని అన్నారు.భూమి అంటే అదొక గౌరవం.గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు. అప్పట్లో మాటకు అంత విలువ ఉండేది.సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగింది.భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదంగా మారింది.ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగింది.భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం.భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా వివరాలు ఉంటాయి.వారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉంది.న్యాయబద్ధంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయి.కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదు.ఎమ్మార్వో ,ఆర్డీవో ,కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది.ధరణి ద్వారా 30 నుండి 40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయి.భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుంది.ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురండి.ఎవరు కబ్జా రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం.వాటిని అభివృద్ధి కొరకు వాడతాం.ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి,దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయి.భవిష్యత్ లో భూ పంచాయితీ లు ఉండవు.ప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చింది.మీకు ఏ సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టుకోండి.జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుందని తెలిపారు.మీ సమస్య ఏమున్నా అధికారుల దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి , ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య ,ఆర్డీవో రామ్మూర్తి,ఇతర శాఖఅధికారులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

**రైతాంగ అభివృద్ధే కాంగ్రెస్ సర్కార్ ద్వేయం...**
**గత పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్నారు..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 24 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాఘవాపూర్, సబ్బితం, రంగాపూర్ మరియు అందుగులపల్లి గ్రామాల్లో గురువారం రోజున సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మాటకు కట్టుబడి, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకువచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 65 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడిగా పుట్టడం తప్పు కాదు పేదవాడిగా మరణించడం తప్పు..

**పాస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /వైరా (అక్షరంన్యూస్)**



ప్రతి మనిషి సమాజంలో ఏమి చేయకుండా వెళ్లిపోతారో అది తప్పని మనం లేకపోయినా మనం చేసిన పనులు చిరస్థాయిగా నిలిచేలా ఉండాలని అన్నారు వైరాలో మండల ప్రజా పరిషత్ దగ్గర ఉన్న గుట్ట బడి హై స్కూల్ నందు కీర్తిశేషులు నంబూరి మధుసూదన్ రావు ప్రథమ వర్ధంతి గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మనం ఎంత డబ్బు సంపాదించామని ముఖ్యం కాదని మనం ఎంతమంది నా అనే వాళ్లను సంపాదించుకున్నాం అనేది సమాజంలో ముఖ్యమని మనం లేకపోయినా చేసిన సేవలను సమాజం గుర్తు పెట్టుకునేలా బతకాలని అన్నారు పేదవాడిగా పుట్టడం తప్పు కాదని కానీ పేదవాడిగా మరణించడం తప్పు అని అన్నారు సమాజంలో డబ్బుతో పనిలేదని మనం సమాజానికి ఏమి చేయకుండా వెళ్ళిపోతారో అది తప్పని ప్రతి మనిషి తనకు ఉన్న సంపాదనలో ఇతరులకు సహాయం అందించినప్పుడే మానసిక సంతృప్తి తో పాటు సమాజం కూడా బాగుపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నంబూరు మధు 15 సంవత్సరాలుగా లయ నిజం కు అనేక సేవలు అందించారని అన్నారు నంబూరు మధుసూదన్ రావు కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి అని నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచలేక ఎదిగారని సమయానికి విలువ ఇచ్చే మనిషి నంబూరు మధు అని తనతో పాటు వ్యాపారాలను కుటుంబాన్ని రెండిటిని సమతూకంగా కష్టపడి పైకి తీసుకొచ్చారని అదేవిధంగా ఆయన చేసిన సేవలు సమాజంలో మంచి గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా తెలిపారు నంబూరు మధు లేకపోవడం జిల్లాకు కూడా నష్టం జరిగిందని అన్నారు చిన్న వయసులోనే మరణించడం బాధాకరమని మధు ఈరోజున ఉంటే లయ నిజం ముందుకు వెళ్లేదని అతను లేకపోవడం లయ నిజం వెనకబడిందని అన్నారు ఏ వ్యక్తితో ఎలా మాట్లాడాలో ఏ మనిషిలో దానగుణం ఉందో ఏ సభ్యుడు ఏ బాధ్యతకు పనికి వస్తాడో ఎవరిలో ఏ నైపుణ్యం ఉందో గుర్తించి అనేకమందిని లయన్స్ క్లబ్బులో చేర్పించారని లయ నిజానికి కీర్తి కిరీటాన్ని అలంకరించిన గొప్ప యోధకుడు మధు అని అన్నారు ప్రతి సంవత్సరం వర్ధంతి రోజున ఐదు సంవత్సరాలు పాటు అతని పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు



ఆయన చేసిన సేవలను చిరస్థాయి వరకు నిలిచేలా చేపడుతామని తెలిపారు ఏమి ఆశించకుండా సమాజ అభివృద్ధికి తోడ్పడే సంస్థ ఒక్క లయన్స్ క్లబ్ మాత్రమేనని అన్నారు . క్లబ్బు సభ్యులందరూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో ఇద్దరు నిరుపేద మహిళలకు ఈ సందర్భంగా కుట్టుమిషన్లను అందించారు. వర్ధంతి కార్యక్రమంలో జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ కిషన్ రాయి క్లబ్బు కోశాధికారి మరికంటి రాంగోపాల్ జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు గురుదక్షిణ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పైడిపల్లి సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు గద్దె నీరజ చెరుకూరు శ్రీనివాసరావు ఏపూరి రాజారావు నంబూరు శ్రీనివాసరావు నంబూరు రామారావు కట్ల సురేష్ పిచ్చిరెడ్డి నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారుద.

## వికారాబాద్ జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులను చేపడుదం

**శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, ఏప్రిల్ 24,అక్షరం న్యూస్:**

వికారాబాద్ మండలం మదన్ పల్లి దగ్గర 4.45 కోట్లతో కొత్త గడి నుండి బంట్వారం వరకు చేపట్టే పునర్నిర్మాణ పనులకు స్పీకర్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం కోటి 81 లక్షల వ్యయంతో అనంతగిరి గుట్ట నంది విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డును స్పీకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మెరుగైన రవాణా సౌకర్య వసతులు కల్పించేందుకు ఎన్ని నిధులైన వెచ్చిస్తామన్నారు. ముఖ్యమైన రవాణా రహదారులతో పాటు గ్రామాల్లో సీసీ రోడ్ల ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న 4 కాటేజ్ లను స్పీకర్ పరిశీలించారు. ఇందులో భాగంగా అనంతగిరిగుట్ట రహదారిలో స్పీకర్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 24 అక్షరం న్యూస్**




ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ ఎంప్లాయిస్ పెద్దపెల్లి జిల్లా ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ కష్టపడి పని చేస్తూ ఈ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావటానికి కష్టపడి పని చేస్తున్నారు ఇలాంటి సందర్భంలో ఉద్యోగులకు సంబంధించినటువంటి చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయి ఆ సమస్యలు పరిష్కరిం చకపోవడం ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింటున్నది రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం తప్పదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వానికి అండగా ఉంటూనే ఉద్యోగుల సమస్యల కోసం ఉద్యమిస్తామని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కన్వీనర్ తూం రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు రాబోయే రోజుల్లో రాష్ట్ర జేఏసీ ఇచ్చే కార్యక్రమాలను ఉద్యోగుల్లోకి తీసుకెళ్లి ఉద్యమం చేస్తామని తెలిపారు

1)ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి

2) ఉద్యోగులకు రావలసిన ఐదు %ణూ% లను వెంటనే చెల్లించాలి

3) కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

4) పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పి ఆర్ సి ని 51% కూడిన ఫిట్మెంట్ ను ప్రకటిస్తూ అమలు చేయాలి

5) ఎంప్లాయిస్ కు సంబంధించిన %జునూ% అమలు చేస్తూ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలి

6) టీచర్లకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలి

7) అంగన్వాడీ టీచర్లకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలి

8) కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఈ యొక్క సమావేశంలో అన్ని సంఘాల బాధ్యులు పాల్గొన్నారు %అస్త్రీం% కార్యదర్శి సత్యనారాయణ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, పి కిషన్ పిఆర్టియు, గండు కృష్ణమూర్తి, మెరుగు సతీష్,కే లక్ష్మణ్, కే సారయ్య, బి పరశు రాముడు, ఎస్ కొమురయ్య, ఎస్ కనకయ్య, శ్రీనివాస్ గౌడ్ మెడికల్ ఫోరం, మనోహర్ రెడ్డి పిఆర్ మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం, విద్యాశాఖ శ్రీధర్, ట్రెజరీ ఫోరం సందీప్ రెడ్డి, పే ఎకౌంట్స్ విభాగం మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ డిఆర్డిఓ తెలంగాణ ఎన్జీవోల సంఘం కోశాధికారి శ్రీనివాస్, ఇంజనీర్ అసోసియేషన్ ఉపేందర్, మిషన్ భగీరథ ఉద్యోగుల సంఘం అనిత, లోకల్ పండు ఉద్యోగుల సంఘం సుమలత, వెటర్నటీ ఫోరం సౌమ్య, డిస్టిక్ పంచాయతీ ఆఫీస్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## జనగామవ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సిద్దేశ్





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 24: ద జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పర్శ సిద్దేశ్ నియమిస్తూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా ఉన్నమండలంలోని ఖిలాషాపూర్ కు చెందిన గాదె రమేష్ గుండెపోటుతో మృతి చెందగా, ఆయన స్థానంలో సిద్దేశ్ నియమించారు. ఈ సందర్భంగా సిద్దేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు,తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉ పాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తో పాటు మండలంలోని కాంగ్రెస్ నాయకులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## సెలవులల్లో పిల్లలు జాగ్రత్త...

**-బావులు, చెరువులో ఈతకు వెళ్లకుండా చూసుకోవాలి.. పరికపల్లి**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /వైరా ( అక్షరంన్యూస్)**

వేసవికాలంలో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించటంతో సెలవులలో పాఠశాలల నుండి ఇంటికి వచ్చిన పిల్లల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలు స్నేహితులతో బావుల వద్దకు ఈత నేర్చుకునే ప్రయత్నం లో ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నందున పిల్లల పట్ల సరైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈత సరదా కుటుంబంలో విషాదం నింపకూడదని ఆయన సూచించారు. ఈతరాని వారు బావుల వద్దకు వెళ్లకూడదని, నేర్చుకునే వారు తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో బావులు, కుంటల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్న కారణంగా మొబైల్ ద్వారా తెలియకుండానే సైబర్ నేరాలకు గురవుతున్నారని, తద్వారా పిల్లల పట్ల తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరమని ఆయన అన్నారు. పిల్లలు పుస్తక పఠనం పట్ల శ్రద్ధ చూపే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ




**కామ్రేడ్ చిలుక శంకర్ ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరంన్యూస్**

ఎన్టీపీసీ ఐఎఫ్టీయు కార్యాలయంలో గురువారం 139 వ మేడే వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా లికామ్రేడ్ చిలుక శంకర్ ఐఎఫ్టీయు జిల్లా ఉపాధ్యక్షులులి హాజరై మాట్లాడుతూ ఐరోపా పెట్టుబడిదారీ వర్గం ఫ్యూడలిజాన్ని ధ్వంసిస్తూ పారిశ్రామిక విప్లవానికి సారధ్యం వహించిందన్నారు. నూతన పారిశ్రామిక కార్మికవర్గం ఉనికిలోకి వచ్చిందని అది సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు యంత్రాల్లో యంత్రమై యాంత్రిక జీవనం గడిపే దుస్థితి సృష్టించిందని, పనిగంటలు తగ్గింపు డిమాండ్ మార్క్స్ జీవిత కాలంలో మొదట యూరోప్ కార్మికవర్గం తెరపైకి తెచ్చిందన్నారు పారిస్ కమ్యూన్ ఓటమి రక్తసిక్తమై అనిచివేతకు దారి తీసిన నేపథ్యంలో యూరోప్ కార్మికవర్గం పురిటినొప్పులు భరించే చీకటి కాలంలో అమెరికా కార్మికవర్గం దీపస్తంభమై (లైట్ హౌస్) నిలిచిందన్నారు. ఆ పోరాట ఫలితమే 1886. చికాగో కేంద్రంగా పెట్టుబడిదారీ వర్గం మీద పనిగంటలు తగ్గింపు కై శ్రామిక వర్గం తిరుగుబాటు బావుటా! ఎగురవేసిందన్నారు. ఆరుగురు కార్మికుల అమరత్వం, ఏడుగురికి ఉరిశిక్ష, నలుగురికి ఉరితీతలతో చరిత్రకెక్కిందన్నారు. 1889 లో ఎంగెల్స్ చొరవతో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ “మే” ఒకటి అంతర్జాతీయ శ్రామిక దీక్షా దినంగా ప్రకటించిందన్నరు. నాటి నుండి నేటి వరకు కార్మికవర్గం పోరాట దినంగా పాటిస్తున్నారని లిమేడేలి లిని సృష్టించిన నాటి వీర చికాగో కార్మికవర్గానికి జేజేలు,లి లిఅమరవీరులకు విప్లవ జోహార్లులి లిమేడేలి విప్లవ స్ఫూర్తితో ప్రపంచ కార్మికవర్గం, భారత కార్మికవర్గం హక్కులు, సౌకర్యాలు, వేతనాలపై పోరాటాలు చేసిందని వారి పోరాట ఫలితమే నేడు కార్మికవర్గం అనుభవించే ఈపాటి కార్మిక చట్టాలున్నాయన్నారు.నాలుగు లేబర్ కోడ్ల బిల్స్ నుండి తేరుకోకముందే స్టార్టప్, ఎస్. ఈ. జెడ్, పెద్ద పెద్ద మాల్స్ కి కార్మిక చట్టాలను అమలు నుండి మినహాయింపు ఇచ్చిందని ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, జిందాల్, అదాని, అంబానీ సంస్థలు వారానికి 70 నుండి 90 గంటల పనిదినం కోసం తమ చైర్మన్లు. సిఈఓల ద్వారా మానసిక యుద్ధం సాగిస్తున్నాయన్నారు, కృత్రిమ మేధస్సు మానవశ్రమని తగ్గించే నేపద్యంలో పని గంటల్ని తగ్గించాల్సిన అవశ్యకత ఏర్పడింది. కోటిమంది కార్మికులు అందుబాటులో ఉండే ఒక నిర్దిష్ట సమాజంలో రోజుకు ఐదు కోట్ల పని గంటల అవసరం వుంటే అందరికీ పని కల్పించి రోజుకు ఐదు గంటల పనిదినం అమలు జరగాలి. ఏఐ ప్రక్రియతో ఐదు కోట్ల బదులు రెండు కోట్ల మానవ శ్రమ సరిపోయే పరిస్థితి ఏర్పడితే అందరికీ పని కల్పించి రెండు పని గంటల దినాన్ని అమలు చేయాలని పెట్టుబడిదారీ వర్గాలు ఏఐ ఆధారంగా కార్మక వర్గంకు పని గంటలు పెంచి అనేక రేట్లు నిరుద్యోగాన్ని పెంచనున్నాయి అన్నారు. ఒకవైపు లేబర్ కోడ్లు, మరోవైపు ఏఐ జతకలసి దేశాన్ని సంక్షోభంలోకి నెడతాయని. బ్రూట్ మెజారిటీతో కరోనా కాలంలో లేబర్ కోడ్లని మోడీ సర్కారు తెచ్చిందని. అవి అమలు జరిగితే కార్మికులు సంఘం, హక్కులతో సహా చట్టబద్ధ హక్కుల్ని కోల్పోతారని “మేడే” పూర్వ బానిసత్వంలోకి తిరిగి కార్మికుల్ని నెడుతుందని బి జె పి, ఆర్ ఎస్ ఎస్, మోడీ సర్కారు ఫాసిస్టు పాలన కార్మికవర్గానికి, రైతాంగానికి, ఇతర పీడిత వర్గాలకు శాపంగా మారిందని అది దేశభక్తి, స్వదేశీ, జాతీయత, మేక్ ఇన్ ఇండియా,అచ్చేదిన్,వికాసిత్ భారత్ వంటి నినాదాలతో ప్రభుత్వరంగం తోపాటు సహజ వనరులను, దేశ సంపదను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పోరేట్ సంస్థలకు అప్పగిస్తుందని. కార్పోరేట్ లో పెట్టుబడుల రక్షణకు, వారి లాభాలు పెంచుటకు మోడీ ప్రతినిధిగా, సి ఈ ఓ గా పని చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రాలతో ముడి పడడం వల్ల నాలుగు లేబర్ కోడ్ల అమలుకై కుట్ర పూర్వక మోడీ సర్కార్ రాష్ట్రాలపై వత్తిడి తెస్తూ ప్రయత్నాలు చేస్తుందని, ఎన్నికలలో నష్టం జరుగుతుందని వాయిదా వేసిందన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చాక 100 రోజులలో అమలు చేస్తానన్నదని, బిజెపి పాలిత రాష్ట్ర సర్కార్లు అమలుకు విధివిధానాలు రూపొందించాయని కొన్ని నాన్ బిజెపి ప్రభుత్వాలు భేషరతుగా అమలుకు నిరాకరిస్తే మరికొన్ని షరతులతో అమలు చేస్తామని చెప్పడంతో వరుసగా వాయిదా పడుతున్నాయని అయితే పాలకవర్గ పార్టీలన్నీ కార్మిక వర్గ హక్కులపై దాడికి కార్పొరేట్ సంస్థలు అనుకూలంగా ఉన్నాయని వాస్తవాన్ని విస్మరించరాదన్నారు.అధికార మార్పిడికి 77 ఏళ్ల తర్వాత కూడా దేశంలో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేదని ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేసే పర్మినెంట్ కార్మికులకు బదులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లను కనీసం కార్మికులుగా కూడా గుర్తించడం లేదన్నారు 90 శాతం అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేవని కార్మిక చట్టాలు అమలులో ఉన్న స్థితిలో సైతం పాలకవర్గ పార్టీలు కార్మిక హక్కులపై అనేక దాడులు చేస్తుంటే రేపు లేబర్ కోడ్ల అమలు తర్వాత తీవ్ర దుస్థితిని ఊహించుకోవచ్చన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ సర్కారు కార్మిక వర్గంతో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పైగా తమ న్యాయమైన సమస్యలపై పోరాడే ప్రజల పోరాటాలను అణిచివేతకు పూనుకుందని, ప్రశ్నించే గొంతుపై మతోన్మాద సర్కారు ఫాసిస్టు చర్యలు కొనసాగిస్తుందని ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందని మైనారిటీలు సామాజిక కార్యకర్తలు అంబేద్కరిస్టులను విప్లవ కమ్యూనిస్టులను హక్కుల కార్యకర్తలను అర్బన్ నక్సల్స్ ముద్ర వేసి %చీ×ూ%, ఉప, కేసులు పెడుతుందన్నారు. వక్ఫ్ చట్టం పేరిట లక్షల ఎకరాలని ఆస్తుల్ని కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలకు దిగిందని కగార్ పేరిట ఖనిజ సంపదను, అడవుల్ని, కార్పొరేట్ల కు అప్పగించాలని చూస్తోందన్నారు. లికార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలపై రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పోరాటాలకు సిద్ధం కావాలని 139వ మేడే ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి గత కార్మిక చట్టాల్ని కొనసాగించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని కానీ నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడిని మాత్రమే, కానీ గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్ల కోసం 139 వ లిమేడేలి ప్రత్యేకంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బి బుచ్చన్న, జి కుమార్, గుండు రాజయ్య, పి రమేష్, జె క్రిష్ణ, బి టి రెడ్డి, జె సందీప్, ఓ మనోహర్, జి తిరుపతి, లతో పాటు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాదుల దాడికి ఖండన, చనిపోయిన వారికి కొవ్వొత్తుల ప్రదర్శనతో సిపిఎం నివాళులు !

### ఇది కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యం. సమగ్ర విచారణకు సిపిఎం డిమాండ్!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




జమ్మూ కాశ్మీర్ లోని సుందరమైన పెహల్గాంలో అమాయకులైన పర్యాటకులుగా వెళ్లిన 28 మందిని ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టిఆర్ఎఫ్) అతి కిరాతకంగా చంపింది. ఈ టెర్రరిస్టు చర్యను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. దీనిలో చనిపోయిన వారికి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది. ఈ టెర్రరిస్ట్ దాడులను వ్యతిరేకిస్తూ ఈ రోజు సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యం రావు గారు మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో టెర్రరిస్టులు జరిపిన ఈ కిరాతకమైన దాడిని పిరికిపందల చర్యగా వర్ణించారు. గతంలో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ కాశ్మీర్ విషయంలో మాట్లాడిన విషయం గాని, టెర్రరిస్ట్ నాయకుడు మాట్లాడిన విషయాలను భారత ఇంటలిజెన్స్ బ్యూరో సీరియస్గా తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. కాశ్మీర్ భద్రతా వ్యవహారాలు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం వారి ప్రకటనలను తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు చేపట్టి ఉండి ఉంటే ఈ రోజు ఈ దారుణ మారణకాండ చోటు చేసుకునేది కాదు. ఈ దుర్ఘటనకి కారణం నిఘా విభాగం పూర్తి వైఫల్యంగా సిపిఎం భావిస్తుంది. ఈ సంఘటన పైన సమగ్రమైన విచారణ జరిపి కాశ్మీరులో శాంతిభద్రతలను కాపాడి, సామాన్య ప్రజానీకానికి శాంతియుత సాధారణ పరిస్థితిలు కాశ్మీర్లో తీసుకురావాలని డిమాండ్ చేస్తుంది. ఆర్టికల్ 370 ని రద్దు చేశామని, కేంద్ర ప్రభుత్వం టెర్రరిస్టుల బారి నుంచి కాశ్మీరును కాపాడినామని, కాశ్మీర్ ని భారత దేశంలో భాగంగా చేసి దాన్ని అభివృద్ధి చేశామని బీరాలు పలికిన కేంద్ర ప్రభుత్వందే పూర్తి బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యంరావు,ఎం రామాచారి ,జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, నాంసాని శంకర్, సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు దండ రాఘవరెడ్డి, కుందారపు రాజ్ కుమార్, ఎండి షమీం, అక్కపాక శంకర్, ముత్తునూరి సంపత్.కృష్ణారెడ్డి, సాంబయ్య, కనకయ్య, లక్ష్మయ్య, నరసయ్య, గార్లతో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాతృ మరణాలపై డిఎం అండ్ హెచ్ ఓ సమీక్ష



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, చైర్ పర్సన్ గా నిర్వహించారు. జిల్లాలో జరిగిన రెండు మాతృ మరణాలు ఒకటి యు పి ఎచ్ సి, అడ్డగుంటపల్లి , మరొకటి పి హెచ్ సి రాఘవాపూర్ పరిధి కి చెందినవి. ఆ మాతృ మరణాల కారణాలపై స్థానిక సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మాత్రం మరణాలు నివారించుటకు గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయుట, నాలుగు ఏ.ఎన్. సి పరీక్షలను చేయించడం, బర్త్ ప్లానింగ్ చేయడం మరియు హైరిస్కు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి తగిన చికిత్స లను ఆస్పత్రి యందు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమములో డాక్టర్ వాణిశ్రీ ప్రోగ్రాం అధికారి, గైనకాలజిస్ట్ లు డాక్టర్ సదానందం, డాక్టర్ స్రవంతి, డాక్టర్ శ్రీదేవి, సంబందిత వైద్యాధికారులు డాక్టర్ మమత, డాక్టర్ మాణికేశ్వర్ రెడ్డి, శ్రీమతి వి. జమున, నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి

## నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టండి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశించారు. గురువారం అశోక్ నగర్ ఉపరితల జలాశయం ఆవరణ లోని పట్టణ ప్రకృతి వనం పరిశీలించారు. అమృత్ పథకంలో భాగంగా ఉద్యానవనాలు , పచ్చదనం పెంపొందించేందుకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకొని అమృత్ మిత్ర ల సహాకారంతో నగరం లోని పట్టణ ప్రకృతి వనాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని ఉపరితల జలాశయాల పరిధిలో మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. ఫైవ్ ఇంక్ లైన్ ఏరియాలో నిర్మిస్తున్న కల్వర్ట్ వద్ద ప్రమాదాలు జరగకుండా సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు . విట్టల్ నగర్ లో డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. 27, 29, 7 వ డివిజన్ లలో కూడా పర్యటి%శీ%చి అభివృద్ధి పనులకు సంబందించి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ ఇ తేజస్విని , టి పి ఎస్ నవీన్ తదితరులు ఉన్నారు.

## భూమి అంటే ఆదాయాన్ని ఇచ్చే వనరే కాదు అది సమాజంలో ఆత్మ గౌరవాన్ని ఇచ్చేది







**పేదలు కడుపునిండా అన్నం తింటారని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**

**వికారాబాద్, ఏప్రిల్ 24,అక్షరం ప్రతినిధి:**

వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపైగురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.భూ భారతి చట్టంతో రైతులతో పాటుగా భూములను కొనుగోలు చేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా వారసత్వ, ప్రభుత్వ , అటవీ , సాగునీటి శాఖ, అసైన్డ్ భూమి, దేవాదాయశాఖ భూముల అనేది స్పష్టంగా తెలుస్తుందని స్పీకర్ తెలిపారు. గా తెలుస్తుంది. భూములు కొనుగోలు చేసే వారు మోసపోకుండా జాగ్రత్తగా ఉంటారని అన్నారు. రైతులకు మేలు చేసే విదంగా క్షేత్ర స్థాయిలో అందరి అభిప్రాయాలను తీసుకుని పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని రూపొందించాలని స్పీకర్ సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్యమని ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి ప్రయత్నంచేయ లేదు. వ్యాపారస్తులు, దళారులకు కొమ్ముకాసే విదంగా నలుగురు పెద్దలు ఏసీ రూమ్ లో కూర్చోని ధరణి అనే భూతాన్ని రూపొందించారని అన్నారు. వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని, ధరణి తో సమస్యలు పెరిగాయని, ఎక్కడ చూసినా చిక్కుముడులతో కూడుకుందని ఆయన అన్నారు. ధరణి కారణంగా ఎంతోమంది రైతులు, కొనుగోలు చేసిన మధ్య తరగతి ప్రజలు ఆత్మహత్యలు చేసుకొని దుస్థితికి తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. ధరణి లో ఉన్న లోపాలను గుర్తించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్న మాటకు కట్టుబడి మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు రైతు బిడ్డకు మాత్రమే తెలుస్తుందని ఆయన అన్నారు.భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పీకర్ తెలిపారు. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయని తెలిపారు .అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుందని, భూ భారతితో మీ భూములకు వంద శాతం భద్రత ఉంటుందని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయని, సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేయడం జరిగిందని, రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారన్నారు. రెవెన్యూ ఆధికారులను కోరేది ఒక్కటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అసలైన పట్టాదారులకే పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని సూచించారు. అన్నదాతల మేలు కోసం తెచ్చిన భూ భారతి చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, దేశ చరిత్రలో మొదటి సారిగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారని ఆయన అన్నారు.సన్న బియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా 2 వేల 858 కోట్లు భారం పడినా పేదలు కడుపునిండా అన్నం తింటారనే మానవత్వంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి భూ సమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా సమస్యలు పరిష్కరించే వెసులుబాటును భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనమా, సీలింగ్, అసైన్మెంట్ , వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూ భారతి లో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 24 అక్షరం న్యూస్**



పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను ఈనెల 25, 28 తేదీలలో పరిశీలన చేయనున్నట్లు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు దరఖాస్తు సమయంలో వారు సూచించిన బ్యాంకుల వారిగా ఆయా బ్యాంక్ శాఖలకు సంబంధించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించనున్నట్లు తెలిపారు 25 శుక్రవారం రోజున ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ, హెచ్డిఎఫ్సి, యాక్సిస్, కేడీసీసీ, తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ బ్యాంకులకు చెందిన దరఖాస్తులను పరిశీలించనున్నారు 28 సోమవారం రోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన దరఖాస్తులను పరిశీలిస్తారు. దరఖాస్తు పరిశీలనకు వచ్చేవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఆధార్,పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ కుల ధ్రువీకరణ పత్రం రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం మొదలైనవి తీసుకొని సకాలంలో దరఖాస్తుల పరిశీలనకు హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ సూచించారు.

## న్యాయవాద వృత్తికి వన్నె తెచ్చిన మున్నూరు కాపు బిడ్డలకు సత్కారం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)**

మున్నూరు కాపు కుటుంబం నుండి న్యాయవాద వృత్తిలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన మేకల నవీన్, స్పోర్ట్స్- కల్చరల్ సెక్రటరీ మరియు రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కె వి వి లక్ష్మీ లకు మున్నూరు కాపు జిల్లా నాయకులు నరాల కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక వి గ్రాండ్ హోటల్ నందు జరిగిన అభినందన సన్మాన సత్కారం..ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, జిల్లా మహిళా అధ్యక్షు-కార్యదర్శులు శ్రీమతి పగడాల మంజుల-పసుపులేటి లక్ష్మీ, జిల్లా ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, నగర అధ్యక్షుడు మదూరి పూర్ణచంద్రరావు,జి శ్రీదేవి,కె శివ కుమారి,గుండ్లపల్లి శేషగిరిరావు సముద్రాల శ్రీనివాసరావు, సంపట నరసింహారావు,తాళ్లూరి సోమయ్య, కుమ్మరికుంట్ల వీరన్న, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు..ఈ సన్మాన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు హాజరయిన సందర్భగా వారికి కూడ సంఘం తరపున సన్మానించి గౌరవించడం జరిగింది..అనంతరం ఇంటర్ మ్నొదటి సంవత్సరము ఫలితాలలో 470 కి గాను 468 మార్కులు సాధించిన తాళ్లూరి నాగతేజను సన్మానించి అభినందించారు.

## మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 24 :**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పాలనను నిరసిస్తూ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో గురువారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి నామాల యాదగిరి అధ్యక్ష వహించగా, రాజు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కేంద్ర ప్రభుత్వ పాలనను నిరసిస్తూ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మే డే ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. కార క్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్. కడారి అయిలయ్య, అంజనేయులు, మైలారం వెంకటేశ్వర్లు, క సమ్మరికుంట్ల దాసు, పులిగిల్ల రాజు, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## పులి కనకదుర్గయ్య కి నివాళులర్పించిన... టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24/ తల్లాడ (అక్షరంన్యూస్)**

వైరా ప్రజాపక్షం రిపోర్టర్..పులి కృష్ణార్జున రావు..తండ్రి పులి కనకదుర్గయ్య ఖమ్మం ఆరోగ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు..తల్లాడ మండలం రామచంద్రపురంలో.. పార్థివ దేహాన్ని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన వెంట కట్ల సంతోష్, కట్ల శ్రీకాంత్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## పహల్గం కాశ్మీర్ ఉగ్ర ఘటన హృదయాన్ని కలిచివేసింది : బీపీ నాయక్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24( అక్షరంన్యూస్)**

పహల్గం కాశ్మీర్ ఉగ్రదాడి ఘటన అందరిని తీవ్రంగా కలిసి వేసింది.బాధితుల ఆక్రోధన, ఆవేదన పదే పదే వెంటాడుతుంది. అమాయకమైన యాత్రిక పౌరులను బలి తీసుకోవడం ముమ్మాటికి సహించరానిది.ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడ్డ సూత్రధారులు పాత్రధారులు ఎవరైనా సరే వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి అంటూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసిన లిబీపీ నాయక్.లి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జాతి మీడియా, జాతీయ మీడియా రెండు కలిసి ఈ అత్యంత ఘోర ఘటనను హిందూ ముస్లింల విభేదాలు అన్నట్లుగా చిత్రీకరించడం అత్యంతమైన హేయమైన చర్య. ఇది ఉగ్రవాదం కంటే కఠినమైన దుశ్చర్య.ఇలాంటి సందర్భాల్లో వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేయండి, రాజకీయాలు మాట్లాడం కూడా సరికాదు. కోవిడ్ సమయం నుండి భారత ఆర్మీ సైన్యంలో దాదాపుగా 1,80,000 మందిని తొలగించడం జరిగిందని తెలిసింది. అగ్నివీర్ తీసుకొచ్చిన కావాల్సిన ఆర్మీ రిక్రూట్మెంట్ జరగలేదు. పహల్గం లాంటి కొండ ప్రాంతాల్లో, ప్రమాదకరమైన పాకిస్తాన్ బోర్డర్లో భారత సైన్యానికి తగ్గించడం సరైన చర్య కాదని నా అభిప్రాయాన్ని పంచుకున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లు ఈఘటనపై పూర్తి బాధ్యత వహించాలి. ప్రతీకారం ఒకటే మన లక్ష్యం కాకూడదు, పటిష్టమైన భద్రతను దేశానికి అందించాలి. బాల్ కోట్, పుల్వామా, పహల్గం ఘటనలు ఏ వైఫల్యాల మీద జరుగుతుంది. సమీక్షించాల్సిన అవసరం కచ్చితంగా ఉంది. ఇంటిలిజెన్స్, సెక్యూరిటీ ఏజెన్సీ, స్పెషల్ మోనిటరింగ్ సిస్టం లో లోపాలు ఏమున్నాయో కూడా విశ్లేషంచాలని పలు అంశాలను లేవనెత్తారు.

# కృషి విజ్ఞాన కేంద్రం, వైరా, గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం..

**నాలుగో సంవత్సరం వ్యవసాయ విద్య చదువుతున్న విద్యార్థులు ఆధ్వర్యంలో రైతు సదస్సు..**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 /తల్లాడ (అక్షరంన్యూస్)**

కృషి విజ్ఞాన కేంద్రం వైరా మరియు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో చదువుతున్న నాలుగో సంవత్సరం



వ్యవసాయ విద్యార్థులు ఆధ్వర్యంలో తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామం రైతు వేదికలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్, ముజామిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సేవలు చేయాలని, రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు. విద్యార్థులు రైతులతో మమేకమై క్రొత్త సాగు పద్ధతులు పాటించేలా, దిగుబడి పెరిగేలా మరియు నికర ఆదాయం వచ్చే విధంగా వాళ్లకి ఎల్లప్పుడూ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకొని, మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్య క్ర మంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల అశ్వరా వుపేటలో జరిగిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు కూడా రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు మరియు రైతులకు తోడ్పాటుగా ఉండాలని సూచించారు. కార్యక్ర మంలో భాగంగా, సత్తుపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు రాబోయే రోజుల్లో వ్యవసాయ అధికారులుగా, శాస్త్రవేత్తలుగా మరియు వివిధ రంగాల్లో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్, డా. జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల అశ్వరా వుపేటలో విద్యార్థులు చదువుకోవడానికి అనువైన వాతావరణం మరియు విద్యార్థులు నేర్చుకోవడానికి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నామని, విద్యార్థులు నేరుగా చూసి నేర్చుకోవడానికి అన్ని రకాల పద్ధతులను కళాశాలలో ఏర్పాటు చేశామని విద్యార్థులు అన్ని వసతులు ఉపయోగించుకొని మరింత బాగా చదివి రైతులకు సేవలు అందించాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం వైరా, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే. రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నాలుగో సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులను వివిధ గ్రామాల్లో ఉంచుతూ, ప్రతి విద్యార్థికి ఒక రైతుతో అనుసంధానం చేసి సుమారు నాలుగు నుంచి ఆరు నెలల పాటు విద్యార్థులు గ్రామాల్లోనే ఉంటూ రైతుల నుంచి విద్యార్థులు సాగు అనుభవాలు, గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయంలో రైతులు పాటిస్తున్న పద్ధతులు గురించి తెలుసుకుంటూ అదే విధంగా



విద్యార్థులు మూడు సంవత్సరాలు చదువుకున్న విద్యను రైతులకు అందజేస్తూ చివరి అంశంలో భాగంగా వ్యవసాయ ప్రదర్శన మరో రైతు సదస్సును నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ప్రతివారం కృషి విద్య కేంద్ర వైరాలో వారికి బోధనను అందించివి కావాల్సిన సలహాలను ఇవ్వడం విద్యార్థులు ఈ నాలుగు నుంచి ఆరు నెలలపాటు వ్యవసాయంలో అన్ని విషయాలు తెలుసుకొని రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సలహాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు రైతు సోదరులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పద్ధతులపై అవగాహన కల్పించారు మరియు రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలం వ్యవసాయ అధికారి, ఎండి తాజుద్దీన్, విస్తరణ అధికారి త్రివేణి , వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట బోధన సిబ్బంది డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఝాన్సీ , డాక్టర్ శ్రవణ్, కృషి విజ్ఞాన కేంద్రం వైరా, శాస్త్రవేత్త ఫణిశ్రీ , రైతు సోదరులు పాల్గొన్నారు.

## వైరా లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. ఏడిఏ తుమ్మలపల్లి కరుణ శ్రీ



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా వ్యవసాయ మార్కెట్ యందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడిఏ కరుణశ్రీ మాట్లాడుతూ ఎఫ్ ఏ క్యు నామ్స్ ప్రకారం రైతులు అందరూ తమ యొక్క ధాన్యాన్ని తాలు లేకుండా తేమ శాతం 17% ఉండేవిధంగా మార్కెట్కు తీసుకురావాల్సిందిగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్, ఓ.డి.సి.ఎం.ఎస్ ప్రతినిధి శివారెడ్డి వ్యవసాయ విస్తారధికారులు రాజేష్,సైదులు పి పి సి ఇంచార్జ్ రాజు రైతులు కామినేని రవి బత్తుల వెంకటేశ్వర్లు బెజవాడ నాగేశ్వరరావు మేడిశెట్టి కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**- బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24/ వైరా (అక్షరంన్యూస్)**

జూలూరుపాడు మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బాణోత్ పద్మ-హనుమ దంపతుల కుమార్తె మంజుశ్రీ - రమేష్ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి మాజీ సీనియర్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకటవీరయ్య వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ పాలుదాస్ కృష్ణమూర్తి, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా సేవా, తాళ్లూరి రామారావు, చంద్రర్, తదితరులు నాయకులు పాల్గొన్నారు

## సామినేని వెంకటేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)**

కల్లూరు : పట్టణం లోని డి. ఎన్.పి. కన్వెక్షన్ నందు జరిగిన సామినేని వెంకటేశ్వరరావు - లక్ష్మి దంపతుల కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టా దయానంద్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## యాసా రామకృష్ణ (లేటు) కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న... మంత్రి పొంగులేటి,టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



కల్లూరు: మండలంలోని చిన్న కొరుకొండ గ్రామానికి చెందిన యాసా భాగాలక్ష్మి-రామకృష్ణ (లేటు) కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలి.....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**

**సేంద్రీయ పద్ధతుల్లో సాగు పంటలపై రైతులు దృష్టి సారించాలి...**

**రైతులలో నమ్మకం కలిగించేలా వ్యవసాయ విద్యార్థులు రైతులతో మమేకమై క్రొత్త సాగు పద్ధతులు పాటించేలా క్షేత్రస్థాయిలో పని చేయాలి.**

**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిధాలయం వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్...**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 24 /తల్లాడ (అక్షరంన్యూస్)**

యాజమాన్య పద్ధతులను ఆనుసరించి అధునిక సాగుతో రైతులకు లాభాలు పెంచడమే లక్ష్యంగా వ్యవసాయశాఖ అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలోని రైతువేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిధాలయం వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగాగ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో నాలుగో సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు రైతులకు నూతన సాగు విధానం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఎగ్జిబిషన్ విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు తిలకించారు. వారు నూతన సాగు పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవ సాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందని, 50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, ఇతర దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని, వ్యవ సాయ విప్లవం తర్వాత దేశం ఆహార స్వావలంభన సాధించిందని కలెక్టర్ తెలిపారు.ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి,ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. వ్యవసాయ విద్యార్థులు రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని సేవలు చేయాలని, అన్నదాత అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడాలని సూచించారు. విద్యార్థులు రైతులతో మమేకమై క్రొత్త సాగు పద్ధతులు పాటించేలా,దిగుబడి పెంచి నికర ఆదాయం వచ్చే విధంగా ఎప్పుడూ సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకొని, మెరుగైనసేవలు అందించాలని, ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. వ్యవసాయ విద్యార్థులు రాబోయే రోజుల్లో వ్యవసాయ అధికారులుగా, శాస్త్రవేత్తలుగా మరియు వివిధ రంగాల్లో స్థిరపడాలని సూచించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు చదువుకోవడానికి అనువైన వాతావరణం మరియు విద్యార్థులు నేర్చుకోవడానికి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నామని, విద్యార్థులు నేరుగా చూసి నేర్చుకోవడానికి అన్ని రకాల పద్ధతులను కళాశాలలో ఏర్పాటు చేశామని విద్యార్థులు అన్ని వసతులు ఉపయోగించుకొని మరింత బాగా చదివి రైతులకు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, డా. జె. హేమంత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి , తల్లాడ మండల తహసీల్దార్ సురేశ్ కుమార్, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, విస్తరణ అధికారి త్రివేణి, డా. మధుసూదన్ రెడ్డి, డా. ఝాన్సీ, డా. శ్రవణ్, శాస్త్రవేత్త ఫణిశ్రీ, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పసిడి పరుగుకు బ్రేక్..

### ట్రంప్ ప్రకటనల ప్రభావంతో మార్కెట్‌లో బంగారం అమ్మకాలు పెరగడంతో ధరలు పడిపోయాయి

ఒక్క రోజే రూ.2,400 పతనం. రూ.94,000 వరకు తగ్గే అవకాశం .న్యూఢిల్లీ: పసిడి పరుగుకు బ్రేక్ పడింది. నిన్న మొన్నటి వరకు రేసు గుర్రంలా పరిగెత్తిన పుత్తడి ధర బుధవారం ఒక్కసారిగా బ్రేక్ తీసుకుంది. మంగళవారం ఢిల్లీ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో రూ.1,02,100 పలికిన 10 గ్రాముల మేలిమి బంగారం ధర బుధవారం రూ.2,400 పతనమై రూ.99,200కు చేరింది. ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి. జూన్‌లో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి బంగా రం ధర బుధవారం మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజిలో (ఎంసీఎక్స్) రూ.1,435 తగ్గి రూ.95,905 వద్ద ట్రేడైంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పుత్తడి ధర దిగొస్తోంది. మంగళవారం రికార్డు స్థాయిలో 3,500.33 డాలర్లకు చేరిన ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి ధర బుధవారం 3,300–3,318 డాలర్ల మధ్య ట్రేడైంది. 'పసిడి ధర చాలా బలహీనంగా ఉంది. ఈ నెల 3 తర్వాత ధర ఇంత భారీగా తగ్గడం ఇదే మొదటిసారి. అయితే ఇది స్వల్ప కాలిక దిద్దుబాటు మాత్రమే' అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చి అనలిస్టు జతిన్ త్రివేది చెప్పారు. వచ్చే కొద్ది రోజుల్లో దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.94,000 నుంచి రూ.98,000 మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.అమ్మకాలు కష్టమే: బంగారం ధరలు లక్ష రూపాయలకు అటూఇటూగా కదలాడుతున్న నేపథ్యంలో అమ్మకాల పరిమాణం 9–11 శాతం పడిపోయే అవకాశం ఉందని రేటింగ్ కంపెనీ క్రిసిల్ అంచనా వేసింది. ఈ ప్రభావం ఇప్పటికే పెళ్లిళ్ల సీజన్, ఈ నెల 30న వచ్చే అక్షయ తృతీయ అమ్మకాలపై కనిపిస్తోంది. ప్రధాన నగరాల్లో ఏ నగల షాపు చూసినా బోసిపోయి కనిపిస్తోంది. వచ్చే కొద్ది మంది కూడా కొద్దిపాటి కొనుగోళ్లతోనే సరిపెడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పెళ్లిళ్ల సీజన్ అమ్మకాలు 40 శాతం కూడా లేవని వ్యాపారులు చెబుతున్నారు.

విలువపరంగా ఓకే: గత ఆర్థిక సంవత్సరం దేశీయ మార్కెట్‌లో పసిడి ధర 25 శాతం పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు చూసినా 20 శాతం పెరిగింది. ఇవే ధరలు కొనసాగితే ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) అమ్మకాల పరిమాణం 9–11 శాతం తగ్గినా, అమ్మకాల విలువ మాత్రం గత ఏడాదితో పోలిస్తే 13 నుంచి 15 శాతం పెరిగి రూ.5 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని క్రిసిల్ చెబుతోంది. తగ్గిన ట్రంప్ జోరే కారణం: తాజా పరిణామాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం విషయంలో ట్రంప్ తెగే వర కూ లాగకపోవచ్చనే అంచనాలు పసిడి ధరలపై ప్రభావం చూపాయి. పెట్టుబడుల రక్షణ కోసం నిన్న మొన్నటి వరకు పసిడిని కొనుగోలు చేసిన మదుపరులు బుధవారం ఒక్కసారిగా అమ్మకాలకు దిగారు. అలాగే వడ్డీరేట్లు తగ్గించక పోతే ఫెడ్ చైర్మన్ జెరోం పోవెల్‌ను ఆ పదవి నుంచి పీకి పారేస్తామని కొద్ది రోజుల క్రితం ప్రకటించిన ట్రంప్ మంగళవారం ఒక్కసారిగా దీనిపై వెనక్కి తగ్గి అలాంటి ఆలోచనే లేదనడం కూడా మార్కెట్‌కు ఊరట కలిగించింది.



# బిజినెస్

## మార్కెట్లోకి రూ.2 లక్షల కోట్ల విలువైన షేర్లు!

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది...**

**మార్కెట్లోకి రూ.2 లక్షల కోట్ల విలువైన షేర్లు!**

**ముగియనున్న యాంకర్ ఇన్వెస్టర్ల లాకిన్ పీరియడ్**



న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో దేశీయ స్టాక్ మార్కెట్ ఇప్పటికే తీవ్ర ఆటుపోట్లకు లోనవుతోంది. ఇది చాలదన్నట్టు వచ్చే నెల రోజుల్లో దేశీయ మార్కెట్‌కు మరో ప్రమాదం కనిపిస్తోంది. ఇటీవల పబ్లిక్ ఇష్యూకి వచ్చిన 22 కంపెనీల ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు వచ్చే నెల రోజుల్లో తమ వద్ద ఉన్న దాదాపు రూ.2.36 లక్షల కోట్ల విలువైన షేర్లను మార్కెట్లో కుమ్మరించే ప్రమాదం కనిపిస్తోంది. లాకిన్ పీరియడ్ కారణంగానే..సెబీ నిబంధనల ప్రకారం ఐపీఓల్లో ఫర్మ్ అలాట్‌మెంట్ పద్ధతిలో షేర్లు పొందిన యాంకర్ ఇన్వెస్టర్లు కనీసం మూడు నెలల వరకు ఆయా కంపెనీల షేర్లను అమ్మకూడదు. ఆ తర్వాత ఇష్టమైతే అమ్మి సొమ్ము చేసుకోవచ్చు. అయితే మంచి కంపెనీల ఐపీఓల్లో కొంతమంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న షేర్లలో కొద్ది మొత్తా న్ని అయినా అమ్మి సొమ్ము చేసుకోవాలనుకుంటారు. ఈ కారణంగానే వచ్చే నెల రోజుల్లో అనేక మంది యాంకర్ ఇన్వెస్టర్లు తమ వద్ద ఉన్న ఐపీఓ షేర్లలో పెద్ద మొత్తాన్ని సెకండరీ మార్కెట్లో కుమ్మరించే అవకాశం ఉందని భావిస్తున్నారు.జాబితాలోని కంపెనీల షేర్లు..యాంకర్ ఇన్వెస్టర్ల లాక్ పీరియడ్ ముగిసే షేర్లలో హ్యుండయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ (హెచ్‌ఎం ఐఎల్) కూడా ఉంది. ఈ కంపెనీ గత ఏడాది అక్టోబరులో రూ.27,870 కోట్ల అతిపెద్ద భారీ ఐపీఓ జారీ చేసి రికార్డు సృష్టించింది.ఈ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్లకు జారీ చేసిన షేర్లలో 50.78 కోట్ల షేర్లకు వచ్చే నెల లాకిన్ పీరియడ్ ముగియబోతోంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ ఎంత లేదన్నా రూ.81,821.65 కోట్ల వరకు ఉంటుంది.హ్యుండయ్ మోటార్‌తో పాటు డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్, స్విగ్గీ, వారీ ఇంజినీర్స్, డెంటా వాటర్ అండ్ ఇన్‌ఫ్రా, అజాక్స్ ఇంజనీరింగ్, డిఫ్యూజన్ ఇంజనీర్స్, నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, గోదావరి బయోరిఫైనరీస్ వంటి కంపెనీల షేర్లు కూడా ఉన్నాయి. దీంతో ఈ కంపెనీల షేర్లు సెకండరీ మార్కెట్లో తీవ్ర ఆటుపోట్లకు లోనయ్యే ప్రమాదం కనిపిస్తోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## నేరేడు పండ్లను విడిచిపెట్టకుండా తినండి..



వేసవి కాలంలో మనకు అనేక రకాల సీజనల్ పండ్లు లభిస్తుంటాయి. వాటిల్లో నేరేడు పండ్లు కూడా ఒకటి. వేసవి కాలం ముగింపు దశకు వచ్చే సరికి ఈ పండ్లు మనకు చాలా ఎక్కువగా లభిస్తాయి. అయితే ఈ పండ్లను తినేందుకు అసలైన సీజన్ ఇదే. నేరేడు పండ్లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. నేరేడు పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో నేరేడు పండ్లు, వాటి విత్తనాలను ఉపయోగిస్తారు. అనేక వ్యాధులను నయం చేసేందుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

రోగ నిరోధక శక్తికి..నేరేడు పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. లేదా ఈ పండ్లకు చెందిన విత్తనాలను పొడిగా చేసి దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజానికి 30 నిమిషాల ముందు తాగుతుండాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన ఆస్ట్రింజెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.

గుండె ఆరోగ్యానికి..నేరేడు పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో పాలిఫినాల్స్ ఇంకా ఆంథో సయనిన్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గుతాయి. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

బరువు తగ్గాలనుకునే వారికి..నేరేడు పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. అంత సులభంగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ పండ్లను తింటే శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే జీర్ణాశయం, పేగుల్లో అల్సర్లు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే పుండ్లు త్వరగా మానిపోతాయి. విరేచనాల సమస్య ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. ఇలా ఈ పండ్లతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

## రోజూ టొమాటో జ్యూస్‌ను తాగితే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే వెంటనే తాగడం మొదలు పెడతారు..



టొమాటోలను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. వీటిని అనేక రకాల కూరల్లో వేస్తుంటారు. టొమాటోలు లేకుండా మనం ఏ కూరను పూర్తి చేయం అంటే అతిశయోక్తి కాదు. నిత్యం మనం చేసే అనేక కూరల్లో టొమాటోలను వేస్తుంటారు. టొమాటోలను వేస్తే కూరలకు మంచి రుచి వస్తుంది. కూరలు చిక్కగా కూడా కనిపిస్తాయి. అయితే టొమాటోలను రోజూ గ్రీన్ సలాడ్ రూపంలో పచ్చిగా కూడా తినవచ్చు. లేదా ఉదయం పరగడుపునే టొమాటో జ్యూస్‌ను ఒక కప్పు మోతాదులో కూడా సేవించవచ్చు. టొమాటోలను తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను రోజూ తాగుతున్నా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటి వల్ల మన శరీరానికి కలిగే మేలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.గుండె ఆరోగ్యానికి..టొమాటోలలో విటమిన సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబ వంటి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే టొమాటోలలో విటమిన్ ఎ కూడా అధికంగానే ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సమస్యలు ఉన్నవారు రోజూ టొమాటో జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. టొమాటోలలో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి మనకు శక్తిని, పోషణను అందిస్తాయి. రోగాలు రాకుండా చూస్తాయి. టొమాటోలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు రోజూ టొమాటో జ్యూస్‌ను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.కండరాల నొప్పులకు..టొమాటో జ్యూస్‌ను తాగితే అందులో ఉండే లైకోపీన్ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. టొమాటోలలో ఉండే మెగ్నిషియం కండరాల పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాలు రిలాక్స్ అయ్యేట్లు చేస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు టొమాటో జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఒళ్లు నొప్పులు తగ్గిపోతాయి. అలాగే రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.చర్మ సంరక్షణకు..టొమాటోలలో ఉండే లైకోపీన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ను తగ్గిస్తుంది.

## అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలని చూస్తున్నారా..?

### అయితే ఈ సరికొత్త డైట్‌ను పాటించండి..!



ఆరోగ్యంగా ఉండేందుకు మనకు అనేక రకాల డైట్స్ అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా సరే తమ సౌకర్యానికి అనుగుణంగా ఉండే డైట్‌ను పాటిస్తుంటారు. అయితే ప్రస్తుతం ఒక డైట్ మాత్రం బాగా ట్రెండింగ్‌లో ఉంది. అదే మైండ్ డైట్. రెండు రకాల డైట్‌లను కలిపి ఈ డైట్‌ను రూపొందించారు. మెడిటరేనియన్‌తోపాటు డ్యాష్ డైట్‌ను కలిపి మైండ్ డైట్‌ను రూపొందించారు. రష్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు ఈ డైట్‌కు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా పలు ఆహారాలను వారంలో నిర్దిష్టమైనన్ని సార్లు కచ్చితంగా తీసుకోవాలి. అలాగే కొన్ని ఆహారాలను తీసుకోవడం మానేయాలి. లేదా వారంలో చాలా తక్కువ సార్లు తీసుకోవాలి. ఇలా మైండ్ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.ఏం తినాలి..? మైండ్ డైట్‌లో బాగంగా వారంలో కనీసం 6 సార్లు కూరగాయలు, ఆకుకూరలను తినాలి, పిండి పదార్థాలు లేని కూరగాయలను ఏదో ఒకటి కచ్చితంగా రోజూ తినాలి. వారంలో కనీసం 2 సార్లు బెర్రీలను తినాలి. వారంలో కనీసం 5 సార్లు నట్స్‌ను తీసుకోవాలి. రోజూ ఆలివ్ ఆయిల్‌ను వంటలకు కచ్చితంగా ఉపయోగించాలి. ఓట్ మీల్, బ్రౌన్ రైస్‌ను వారంలో కనీసం 3 సార్లు తినాలి. వారానికి ఒకసారి చేపలను కచ్చితంగా తినాలి. వారంలో 3 సార్లు బీన్స్, వారానికి 2 సార్లు చికెన్ లేదా కోడిగుడ్లను, రోజుకు ఒక గ్లాస్ వైన్‌ను (వీలుంటే) తాగాలి. ఇలా మైండ్ డైట్‌లో భాగంగా ఈ ఆహారాలను కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది.ఏం తినకూడదు..? మైండ్ డైట్‌ను పాటించే వారు మటన్ తినకూడదు. లేదా వారంలో ఒకసారి తినవచ్చు. అంతకు మించరాదు. వెన్న, నెయ్యి రోజుకు ఒక టీస్పూన్ మించకూడదు. చీజ్‌ను వారంలో ఒకసారి మాత్రమే తినవచ్చు. పేస్ట్రీలు, స్వీట్లను కూడా వారంలో ఒకసారి మాత్రమే తినాలి. వేపుళ్లను కూడా వారంలో ఒకసారి మించి తినకూడదు. ఇక మైండ్ డైట్‌ను పాటిస్తే అనేక లాభాలను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

## ఉగ్ర దాడిని ఖండిస్తూ భద్రాచలంలో కొవ్వొత్తుల ర్యాలీ

**కాశ్మీరులోని పహాల్గం ఉగ్రవాది దాడిని ఖండించిన స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు , డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య , వివిధ పార్టీల నాయకులు, యువత, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు..**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 24/ అక్షరం న్యూస్ : స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు కాశ్మీరులోని పహాల్గం ఉగ్రవాది దాడిని ఖండించిన స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు, డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య , యువత, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు.కొవ్వొత్తుల ర్యాలీ, నిరసనలు, ఉగ్రవాదం పై నినాదాలు..ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.దమ్ముంటే ఇండియా ఆర్మీ ని ఢీ కొట్టి చూడాలని, అంతేతప్ప... అమాయకులైన టూరిస్టులపై పాకిస్తాన్ ఉగ్రవాది దాడులు, వారి పిరికితనానికి నిదర్శనమని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, యువత, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## జేబీపీ జిల్లా అధ్యక్షులుగా రాసపల్లి కళ్యాణ్ నియామకం

**రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు యెర్రా కామేష్.**



హైదరాబాద్ / ఏప్రిల్ 24/అక్షరం న్యూస్ – : జై భీమ్ రావు భారత్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తార్నాక కు చెందిన రాసపల్లి కళ్యాణ్ ను హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ నియమించారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ ఎవరైతే దెబ్బలు తింటారో వాళ్లే కేకలు వెయ్యాలని చెప్పిన మహాత్మ జ్యోతిబా పూలే వ్యాఖ్యలను బహుజనులు ఆదర్శంగా తీసుకొని, సమానత్వం కోసం, తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు రాసపల్లి కళ్యాణ్ మాట్లాడుతూ త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి జిల్లా కమిటీల నిర్మాణం చేసి, పోలింగ్ బూత్ స్థాయి వరకు కమిటీ లు ఏర్పాటు చేస్తానని, పార్టీ బలోపేతం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యపరిచి వారిని మమేకం చేసి ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు, సమతా సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. బహుజనులు నూతన రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. భీమ్ రావు అంబేద్కర్ ఆలోచనా విధానమే బహుజనులకు రక్షణ అని తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో అశువులు బాసిన 27 మంది కి ఘనంగా నివాలి..



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ : స్థానిక టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో స్థానిక నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ భద్రాచలం నందు మొన్న జమ్ము కాశ్మీర్ పహల్గమ్ నందు ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో అశువులు బాసిన 27 మంది చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి, మౌనం పాటించారు, తదనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి పాకిస్తాన్ చర్య పట్ల తీవ్ర నిరసన తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్ చర్య పిరికిపంద చర్యలని, ఇటువంటి చర్యలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నదని, దాని అనుగుణంగా త్వరలోనే భారత ప్రభుత్వం ధీటైన సమాధానం చెబుతుందని తెలియజేస్తూ... యావత్ ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఈ చర్యను తీవ్రంగా ఖండించాయని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నీటిపారుదల శాఖ కార్యదర్శి మరియు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామల శ్రీనివాస్, సాధిక్ భాష మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడితే భారత సైన్యం త్వరలోనే వాళ్ళ పీచం అనచవలసిన సమయం ఆసన్నమైనదని త్వరలో అది జరిగితీరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు బాలకృష్ణ హరన్ గాంధీ లింగమూర్తి వెంకటరమణ మల్లికార్జున ప్రసాద్ శాంత కుమారి, గంగరాజు అన్వర్ పాపారావు సత్యనారాయణ తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం..

- **రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..**
- **భద్రచాలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)

రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని భద్రాచలం అసిస్టెంటు సూపరింటెండెంటు శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. గురువారం భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధపడుతున్న 357వ సారి రక్తం ఎక్కించుకుంటున్న టి. సంపత్, 285వ సారి రక్తం ఎక్కించుకుంటున్న జి. ఇందు, 369వ సారి రక్తం ఎక్కించుకుంటున్న ఎన్.శివ కుమారి, 272వ సారి రక్తం ఎక్కించుకుంటున్న క్రాంతి కిరణ్ లకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తరపున బట్టలు మరియు పోషకాహారం అందించారు.






అనంతరం ఐఆర్సిఎస్ జిల్లా కో–ఆర్డినేటర్



డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో సికిల్సెల్ ఎనిమియా, తలసేమియా వ్యాధి ఎక్కువగా ఉన్నది. 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన ఆవశ్యకత కొంత మందికి ఉందని, తెలుపుతూ రక్తదాన శిబిరాలను రెగ్యులర్గా నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరగా భద్రాచలం ఏఎస్పీ శ్రీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్ సుముఖత వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ డా" ఎస్.ఎల్.కాంతారావు, తిప్పిన సిద్దులు, డా" ఎ.చంద్ర ప్రసాద్, రొటేరియన్ అబ్రహం, వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, పల్లంటి దేశప్ప, డా" వై. భాను ప్రసాద్, జి. భూపతిరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ పహాల్గం ఉగ్రవాద దాడులను ఖండించండి..

**సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం..**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ : కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించాలని కోరుతూ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ కాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడి హేయమైన చర్యని దీన్ని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఉగ్రవాద దాడిలో కాశ్మీర్ లోని పర్యాటకులు 27 మంది మృతి చెందారని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. మతం పేరుతో ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిని క్షమించరాదని కఠినంగా శిక్షించాలని అన్నారు. జరిగిన సంఘటనకు కొంతమంది మతోన్మాదులు మతం రంగు పులిమి ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఉగ్రవాదులను అడ్డుకొని తమ ప్రాణాలను అర్పించిన యువకుడు ముస్లిం అని చనిపోయిన వారిలో హిందువులతోపాటు క్రైస్తవులు ముస్లింలు కూడా ఉన్నారని వారందరూ భారతీయులు అనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. ఏ మత ఉన్మాదమైన దేశానికి ప్రపంచానికి ప్రమాదమని వారు పేర్కొన్నారు.. సంఘటన జరిగిన ప్రాంతంలో మిలటరీ బలగాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. కేంద్ర నిఘా సంస్థలు ఉగ్రవాద దాడులు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించిన ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం సరైనది కాదు అని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కోరాడ శ్రీనివాస్ కనక శ్రీ.స్. డి ఫిరోజ్, డి రాఘవయ్య, సిహెచ్ మాధవరావు, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# 07 కేజీల గంజాయి పట్టివేత.. బజాజ్ పల్సర్ స్వాధీనం.

**ఇద్దరి అరెస్ట్.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 24/ అక్షరం న్యూస్ : ఆంధ్ర–ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్ర–ఒరిస్సా బోర్డర్ నుంచి భద్రాచలం మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి గంజాయిని తూకం వేయగా ఏడు కేజీలు ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు బజాజ్ పల్సర్ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీన పరచుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న గంజాయి విలువ



రూ. 3.5 లక్షలు గా ఉంటుందని వారు తెలిపారు.

ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.



# ట్రంప్ నిర్ణయానికి కోర్టులో చుక్కెదురు

- స్వల్ప కారణాలతో విద్యార్థుల వీసాల రద్దు
- వాటిని పునరుద్ధరిస్తూ న్యాయస్థానం ఆదేశాలు

వాషింగ్టన్, ఏప్రిల్24 అక్షరం న్యూస్ :

వీసాల రద్దుతో ఇబ్బంది పడ్డ భారత్ విద్యార్థులకు ఊరట దక్కింది. వీరితో పాటు పలుదేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపేసిన ఎస్ఈవీఐఎస్ అంటే స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందినవారున్నారు. అమెరికా విదేశాంగశాఖ వీరి వీసాలను రద్దు చేయడంతోపాటు ఎస్ఈవీఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ అంటే ఓటిపి కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలల పాటు– అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్–1బీ వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఓపీటీ– స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. మరోవైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలోపడ్డారని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు. ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు.తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఒక విద్యార్థిపై గృహహింస కేసు నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటు–న్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్నవారి పరిస్థితిని ఏఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.

## గోదావరి -బనకచర్లను ఆపండి

**నదీయాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ**



హైదరాబాద్,ఏప్రిల్24( అక్షరం న్యూస్ :

గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ లేఖ రాసింది. గోదావరి – బనకచర్ల లింక్ విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, –ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించామంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి – బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు– చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల పక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి – ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతుండగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పోరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.

# ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి !



ఏప్రిల్24( అక్షరం న్యూస్ :

పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా...సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. అలాగే ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేధానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. అవసరమైతే పాక్ ఆక్మిత కాశ్మీర్‌ను విలీనం చేసుకోవాలి. అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. భారత్ అంటే బలమేమిటో సత్తా చాటి పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి. మాటలతో పాక్ దారికి రాదు. దానికి గట్టిగా ఉద్ది చెప్పేందుకు సైనిక చర్యకు దిగాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతపరమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మోహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ –ఏ – తోయిబా, జైష్ –ఏ – మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉగ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకుపోవడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం కాదు...దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకంగా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమానవీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకుంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవాదులు చేసిన మతాధార మారణకాండ..పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి. ఉగ్రవాదుల ఏరివేతకు జల్లెడ

# 29వ తేదీన హైదరాబాదు లోని ఇందిరా పార్క్ ముందు ఆల్ పెన్షనర్స్ ధర్నా జయప్రదం చేయండి.

**పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను మరియు పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలి**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 24/ అక్షరం న్యూస్ : తెలంగాణఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 29 న హైదరాబాదులోని ఇందిరా పార్క్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి గార్లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించటంలో విఫలమైనందున, దశ లవారీగా చేయబోయే పోరాటంలో భాగంగా గత సంవత్సరం నవంబర్ 5 మరియు 6 తేదీలలో పెన్షన్ పేమెంట్ కార్యాలయాల ముందు తర్వాత నవంబర్ 19వ తేదీన జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించి మెమోరాండం సమర్పించాము. కనుక ఒక డి ఏ విడుదలైంది. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని వృద్ధులైన పెన్షనర్స్ ఇబ్బందులకు గురవుతున్నారు కనుక వారికి అన్ని ఆసుపత్రులలో హెల్త్ కార్డులను వర్తింప చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన వారి ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని,




పెన్షనర్లందరినీ ఇన్కమ్ టాక్స్ నుండి మినహాయించాలని, మొదలైన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లడానికి ఈనెల 29న ఇందిరా పార్కు వద్ద ధర్నా చేయాలని నిశ్చయిం చారు. కనుక మన భద్రాచలం డివిజన్ నుండి వీలైనంత ఎక్కువ మంది పెన్షనర్లు ధర్నాలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి. గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, సంఘ ఉపాధ్యక్షుడు ఎస్ రాజబాబు, కార్యదర్శులు డి శివప్రసాద్, మురళీకృష్ణ, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పంపన సత్యనారాయణ, నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. ఎస్ ఐలయ్య, సుధాకర్ రెడ్డి, అక్కయ్య, ఒక్క రాంబాబు, వి రాంబాబు, తదితరులు కోరుతున్నారు.

## అబీర్ గులాల్ భారత్‌లో నిషేధం



పాకిస్థాన్ నట-డు ఫవాద్ ఖాన్ హీరోగా నటించిన సినిమా 'అబీర్ గులాల్' ను భారత్ నిషేధించింది. వాణీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ మూవీ పాకిస్థాన్ నటుడి సినిమా కావడంతో.. ఈ మూవీ ప్రకటన వెలువడిన క్షణం నుంచే బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట వ్యతిరేకత మొదలైంది. పహల్గాం ఉగ్రదాడి పరిణామాల నేపథ్యంలో ఈ సినిమాని బ్యాన్ చేస్తున్నట్టు అధికారిక వర్గాలు వెల్లడించినట్టు- జాతీయ మీడియా పేర్కొంది. మే 9న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోవైపు, యూట్యూబ్లో ఈ సినిమా పాటలను తొలగించారు. ఈ విషయంపై మేకర్స్ స్పందించలేదు. ఉగ్రదాడిపై స్పందించకుండా.. అదే రోజు సోషల్ మీడియా వేదికగా సినిమాని ప్రమోట్ చేశారంటూ వాణీ కపూర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్ నటులను ప్రోత్సహిస్తున్నారంటూ బాలీవుడ్ పైనా కొందరు ట్రోల్స్ చేస్తున్నారు. రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో ఆర్తి ఎస్. బగ్దీ 'అబీర్ గులాల్'ను తెరకెక్కించారు.

## విమర్శకులూ..నా కుటుంబ సభ్యులే: ఏఆర్ రెహ్మాన్



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ గతేడాది తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 29 ఏళ్ల వైవాహిక జీవితానికి ఇద్దరూ పరస్పర అంగీకారం తో ముగింపు పలికామని చెప్పుకొచ్చారు. అయితే తాను విడాకుల ప్రకటించిన అనంతరం తనపై సోషల్ మీడియాలో చాలా విమర్శలు వచ్చాయని రెహమాన్ చెప్పుకోచ్చాడు. కానీ ఈ విమర్శలు తన కుటుంబసభ్యులే చేశారని అనుకుంటానని తెలిపాడు. సెలబ్రిటీల జీవితాల గురించి అందరూ తెలుసు కోవాలనుకుంటారు. వారి జీవితంలో ఏం జరుగుతుందో గమనిస్తారు, విమర్శిస్తారు. విమర్శల నుంచి ఎవరూ తప్పించుకోలేరు. నేనూ అంతే. నా గురించి తప్పుగా మాట్లాడేవారిని కూడా నా కుటుంబ సభ్యుల్లాగే భావిస్తాను. నేను ఒకరి కుటుంబం గురించి తప్పుగా మాట్లాడితే.. రేపు నా కుటుంబం గురించి ఎవరో తప్పుగా మాట్లాడుతారు. మన ఇండియన్ కల్చర్ ప్రకారం.. ఎవరూ అనవసరమైన విషయాలు మాట్లాడకూడదు, ఎందుకంటే ప్రతి ఒక్కరికీ సోదరి, భార్య, తల్లి ఉంటారు. ఎవరైనా బాధాకరమైన మాటలు అన్నప్పుడు, నేను, 'దేవుడా, వారిని క్షమించి, సన్మార్గంలో నడిపించు' అని రెహమాన్ చెప్పుకోచ్చాడు.

## పాకిస్తాన్‌తో క్రికెట్ సంబంధాలు పూర్తిగా తెగినట్టేనా?

పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇప్పుడు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని భారతదేశం నిశ్చయించుకుంది. భారతదేశం ఉగ్రవాద దేశానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంది. బుధవారం (ఏప్రిల్ 23, 2025) ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశంలో సింధు జల ఒప్పందం రద్దు, పాకిస్థానీయులకు వీసాలు ఇచ్చేందుకు నిరాకరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు బీసీసీఐ తరపున బిగ్ స్టేట్మెంట్ వచ్చింది. భవిష్యత్తులో భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై కీలక ప్రకటన చ్టేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దుర్ఘటనలో నష్టపోయిన బాధితులకు అండగా నిలబడాల్సిన టైం అని అన్నారు. ఈ ఘటనతో భారత్ , పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఎలా ఉంటాయనే ప్రశ్నిస్తే.... ప్రభుత్వం ఏమి చెబితే అది చేస్తామని అన్నారు. ప్రభుత్వం గతంలో నిర్ణయించినందుననే ఇప్పటి వరకు పాకిస్థాన్‌తో ద్వైపాక్షక సిరీస్‌లు ఆడం లేదు. ఇకపై కూడా పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవు. ఐసీసీ ఈవెంట్ విషయానికి వస్తే, ఐసీసీ ఇన్వాల్వ్‌మెంట్ కారణంగా ఆడుతున్నాము అని అన్నారు. రెండు జట్ల మధ్య చివరి ద్వైపాక్షిక లిమిటెడ్ ఓవర్స్ (50 ఓవర్లు) సిరీస్ 2012-13లో జరిగింది, ఆ సమయంలో భారత్ వచ్చిన పాకిస్థాన్ ఈ సిరీస్ అడింది. పాకిస్థాన్ జట్టు 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో ఆడటానికి వచ్చింది. పాలఘాట్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్థాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువారం ఏప్రిల్ 24న జరగాలి. ఈ ప్రకటన పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ ద్వారా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %ఖ%లో పోస్టు చేశారు. జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ధృవీకరించారు.

# నేను పక్కా భారత్ మూలాలున్న వ్యక్తినే



### ప్రభాస్ మూవీ హీరోయిన్ ఇమాన్వీ స్పష్టం

కాశ్మీర్‌లోజరిగిన మారణకాండ మీద ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ నటీనటులను మన సినిమాల్లో నటింపజేయకూడదంటూ ఒక డిమాండ్ వినిపిస్తోంది. అందులో ముఖ్యంగా ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా మీద ఆ ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇమాన్వీ పాకిస్తాన్ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమె తండ్రి గతంలో పాకిస్తాన్ మిలిటరీలో పనిచేశారని, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన ఆమె ప్రభాస్ హీరోయిన్‌గా నటిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఘటన మీద ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. జరిగిన దారుణం గురించి స్పందిస్తూ, కాశ్మీర్ ఘటనలో బాధితులైన వారందరికీ ఆమె సంతాపం వ్యక్తం చేసింది. ఇలాంటి వైలెన్స్ ను తాను ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే, తన ఫ్యామిలీ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి స్పందిస్తూ, 'మా కుటుంబం నుంచి ఎవరికీ పాకిస్తాన్ మిలిటరీతో సంబంధం లేదు. ఈ విషయం ఎలా పుట్టుకొచ్చిందో తెలియదు, కానీ ఈ విషయం సహా ఎన్నో విషయాలు నా గురించి తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయి. ఇంకా బాధించే విషయం ఏమిటంటే, బాధ్యత కలిగిన జర్నలిస్టులు, మీడియా అవుట్‌లెట్‌లు కూడా సోషల్ మీడియాని ఫాలో అవుతున్నారు కానీ నిజానిజాలు ఖరారు చేసుకుని స్పందించడం లేదు. నేను ఒక ప్రౌడ్ ఇండియన్-అమెరికన్. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడతాను. మా తల్లిదండ్రులు యూత్‌లో ఉన్నప్పుడే అమెరికాలోని లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాకి షిఫ్ట్ అయ్యారు. వారు అమెరికా పౌరులయ్యారు. అమెరికాలో నా యూనివర్సిటీ- ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్‌గా మారాలని అనుకున్నాను. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నాకు వచ్చిన అవకాశాలకు నేను చాలా కృతజ్ఞురాలిని. ఖచ్చితంగా నేను భారత మూలాలు ఉన్న వ్యక్తిని. దయచేసి ఈ విషయంలో నన్ను బ్యాడ్ చేయకండి అంటూ ఆమె చెప్పుకొచ్చింది.




# శ్రీదేవిని బాగా ఆరాధించాను




### నటుడు నాని మనసులో మాట

తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాని ఎప్పుడూ ముందుంటారు. ఆయన నటించిన తాజా సినిమా 'హిట్ 3'. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా గడపుతున్నారు నాని. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన హీరోయిన్ గురించి చెప్పారు. శ్రీదేవి అంటే ఎంతో ఇష్టం. ఆమెను ఆరాధించాను. 'క్షణ క్షణం' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. లక్షల సార్లు చూడగలిగిన చిత్రమది. ఆమె అంత అందంగా ఎలా ఉన్నారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. ఆ సినిమాకే శ్రీదేవి అందాన్ని తెచ్చారని తెలిపారు. 'హిట్ 3', అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2' ఒకే రోజు విడుదలవుతున్నాయి కదా.. పోటీ తప్పదా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. రైడ్ 2'కు ప్రాధాన్యమివ్వండి. అజయ్ సర్‌తో నాకు పోటీ-లేదు. మీకు వీలుంటే 'హిట్ 3'ను థియేటర్‌లో చూడండి' అని చెప్పారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు నాని. తాజాగా ఆయన ఓ అభిమానిని ప్రోత్సహించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. 'హిట్ 3' ప్రమోషన్‌లో భాగంగా ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన ఓ అభిమాని తన వద్ద మంచి కథ ఉందని చెప్పారు. దీంతో నాని అతడిని స్టేజ్ పైకి పిలిచి మాట్లాడారు. కథకు సంబంధించిన స్క్రిప్ట్ పేపర్‌ను తీసుకున్నారు. తప్పకుండా దాన్ని చదివి రిప్లై ఇస్తానని చెప్పారు. 'మిమ్మల్ని చూస్తుంటే సినిమాపై మీకున్న అభిమానం కనిపిస్తుంది. ఇలానే ఉండండి. ఏదో ఒకరోజు గొప్ప దర్శకుడు అవుతారు' అని ప్రోత్సహించారు. అతడిని ప్రేమగా హత్తుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.





## ఎస్ఆర్‌హెచ్ ఆటగాళ్లపైకి బాటిల్స్ విసిరేసిన ఫ్యాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం (ఏప్రిల్ 23) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేసింది. హెన్రీచ్ క్లాసెన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), అభినవ్ మనోహర్(37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ముంబై 15.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి టార్గెట్ ను ఛేదించింది. రోహిత్ శర్మ 70 పరుగులతో ముంబైను ఈజీగా గెలిపించాడు. కాగా ఈ ఓటమితో ఎస్ ఆర్ హెచ్ ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు సన్నగిల్లాయి. దీంతో ఆ జట్టు అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలోనే ముంబై చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్.. ఆటగాళ్లపై వాటర్ బాటిల్స్ విసిరేశారంటూ ఓ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన వారందరూ ఇది నిజమే అనుకుంటున్నారు. కానీ ఇది ఒక ఫేక్ వీడియో. %జుజూఱఎజశీఎఎవత్‌యవశ్రీబస్త్రబ% అనే ఒక ఇన్ స్టా గ్రామ్ యూజర్.. ఈ ఫేక్ వీడియోను షేర్ చేశాడు. సదరు యూజర్ ఆర్‌సీబీ ఫ్యాన్ అయినట్లున్నాడు. అందుకే ఎస్ఆర్ హెచ్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ ను రెచ్చగొట్టేలా ఈ ఫేక్ వీడియోను షేర్ చేస్తున్నాడు.

ఇది ఫేక్ వీడియో అని, మిస్ లీడింగ్ కంటెంట్ అని ఎక్స్ ఏఐ టూల్ గ్రోక్ కూడా స్పష్టం చేసింది.

ఈ ఘటన బుధవారం జరిగిన మ్యాచ్‌లో అసలు జరగలేదని, మైదానంలోకి బాటిల్స్ విసిరేసారనడానికి స్పష్టమైన ఆధారాలు లేవని గ్రోక్ క్లారిటీ ఇచ్చిది. పైగా ఉప్పల్ స్టేడియం రూల్స్ ప్రకారం వాటర్ బాటిల్స్‌ను అనుమతించరని కూడా గ్రోక్ పేర్కొంది. కానీ కొంత మంది ఈ ఫేక్ వీడియోను నిజమేనని పొరబడుతున్నారు. అదే సమయంలో ఇతరుల జట్లను, ఆటగాళ్లను టార్గెట్ గా చేసుకుని ఇలాంటి వీడియోలు క్రియేట్ చేయడం బాధాకరమంటున్నారు.

# రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత




బాహుబలి' మూవీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ రెంజ్.. క్రేజ్ ఎలా పెరిగిపోయిందో చెప్పక్కర్లేదు. కానీ, ఆ తర్వాత వచ్చిన సినిమాలు నిరాశనే మిగిల్చాయి. ఇక 'సలార్' హిట్ తో ఖుషీలో ఉన్న ఆయన ఫ్యాన్స్.. 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ విజయం సాధించడంతో పండగ చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో వరుస ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. 'రాజాసాబ్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ పార్ట్ - 2' ఇలా వరుస పెట్టి చూసుకుంటే అరడజను పైనే సినిమాలు లైన్ లో పెట్టాడు ప్రభాస్. అయితే ఇందులో విడుదలకు సిద్ధంగా ఉన్న మూవీ అంటే 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్నా ఈ మూవీని పూర్తి హార్రర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రేక్షకులో ఈ మూవీ పై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రభాస్ సరసన మాలవిక మోహన, నిధి అగర్వాల్ నటిస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. గతంలో ఏప్రిల్ 10న ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. కానీ, ఈ సినిమా పనుల్లో ఆలస్యం అవుతుండటంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ సినిమా రిలీజ్‌పై దర్శకుడు మారుతి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఓ ఆటోరిక్షాపై రాజాసాబ్‌లోని ప్రభాస్ ఫోటో ఉండటాన్ని ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోకు ఆయన 'అలర్ట్.. వేడి గాలులు మే లో మరింత పెరగనున్నాయి' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దీంతో త్వరలోనే 'రాజా సాబ్' నుంచి ఓ సాలిడ్ అప్డేట్ అయితే రానుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




## ఎస్ఆర్‌హెచ్ ఆటగాళ్లపైకి బాటిల్స్ విసిరేసిన ఫ్యాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా బుధవారం (ఏప్రిల్ 23) ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేసింది. హెన్రీచ్ క్లాసెన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), అభినవ్ మనోహర్(37 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన ముంబై 15.3 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి టార్గెట్ ను ఛేదించింది. రోహిత్ శర్మ 70 పరుగులతో ముంబైను ఈజీగా గెలిపించాడు. కాగా ఈ ఓటమితో ఎస్ ఆర్ హెచ్ ప్లే ఆఫ్ అవకాశాలు దాదాపు సన్నగిల్లాయి. దీంతో ఆ జట్టు అభిమానులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఈ క్రమంలోనే ముంబై చేతిలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్.. ఆటగాళ్లపై వాటర్ బాటిల్స్ విసిరేశారంటూ ఓ వీడియో నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన వారందరూ ఇది నిజమే అనుకుంటున్నారు. కానీ ఇది ఒక ఫేక్ వీడియో. %జుజూఅఎజశీఎఎవత్‌యవశ్రీబస్త్రబ% అనే ఒక ఇన్ స్టా గ్రామ్ యూజర్.. ఈ ఫేక్ వీడియోను షేర్ చేశాడు. సదరు యూజర్ ఆర్‌సీబీ ఫ్యాన్ అయినట్లున్నాడు. అందుకే ఎస్ఆర్ హెచ్ ఆటగాళ్లు, ఫ్యాన్స్ ను రెచ్చగొట్టేలా ఈ ఫేక్ వీడియోను షేర్ చేస్తున్నాడు. ఇది ఫేక్ వీడియో అని, మిస్ లీడింగ్ కంటెంట్ అని ఎక్స్ ఏఐ టూల్ గ్రోక్ కూడా స్పష్టం చేసింది. ఈ ఘటన బుధవారం జరిగిన మ్యాచ్‌లో అసలు జరగలేదని, మైదానంలోకి బాటిల్స్ విసిరేసారనడానికి స్పష్టమైన ఆధారాలు లేవని గ్రోక్ క్లారిటీ ఇచ్చిది. పైగా ఉప్పల్ స్టేడి యం రూల్స్ ప్రకారం వాటర్ బాటిల్స్‌ను అనుమతించరని కూడా గ్రోక్ పేర్కొంది. కానీ కొంత మంది ఈ ఫేక్ వీడియోను నిజమేనని పొరబడు తున్నారు. అదే సమయంలో ఇతరుల జట్లను, ఆటగాళ్లను టార్గెట్ గా చేసుకునిఇలాంటివీడియోలు క్రియేట్ చేయడం బాధాకరమంటున్నారు.

# చంపేస్తామంటూ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్




టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుంచి లైఫ్ థ్రెట్ మెయిల్ వచ్చింది. నిన్ను చంపేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ పేరుతో మెయిల్ పంపించారు. దీనిపై గంభీర్ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని గౌతమ్ గంభీర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపి, భారతదేశం ఈ దారుణమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో మృతుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారంతా ఇంతకింత అనుభవించాల్సి ఉంటుందని భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని రాశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఈ దాడికి లష్కర్-ఎ-తైయబా ప్రాక్సీ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్) బాధ్యత వహించింది. అయితే, పాకిస్థాన పాత్ర బహిర్గతమైన తరువాత కూడా ఈ ఉగ్రవాద దాడిలో తనకు ఎలాంటి పాత్ర లేదని చెబుతోంది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ దాడిలో తమకు ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నారు. విచారణ కోసం వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నేడు అనగా ఏప్రిల్ 24న జరుగుతోంది. ఈ ప్రకటనను పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో పోస్టు చేశారు, ఇందులో జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ఆయన తెలిపారు. ఆయన ఇల్లా రాశారు, "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా నేడు సాయంత్రం ఏప్రిల్ 24 గురువారం ఉదయం జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు."

# అంపైర్ల తప్పిదంతోనే కిషన్ ఔట్..



ఉప్పల్ మైదానం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. వారం వ్యవధింలో రెండోసారి ముంబైపై సన్ ఓడిపోయింది. ఈ రెండుసార్లు బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి మూటగట్టుకుంది. ఇక ఈ మ్యాచ్ లో ఇషాన్ కిషాన్ ఔట్ పై చెలరేగిన వివాదం క్రికెట్ ప్రేమికులను అలజడికి గురి చేస్తోంది. ముఖ్యంగా ఇన్నింగ్స్ మూడో ఓవర్ ను దీపక్ చాహర్ బౌలింగ్ చేయగా,, లెగ్ స్టంప్ కు కాస్త ఆవలగా వచ్చిన బంతిని కిషన్ వేటాడగా, అది నేరుగా కీపర్ చేతుల్లో పడింది. అయితే దీనిపై అటు వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ గానీ, ఇటు బౌలర్ చాహర్ కానీ అప్పీల్ చేయలేదు. అయితే కిషన్ మాత్రం క్రీజును వీడి డగౌట్ కు వెళ్లిపోయాడు. దీంతో అంపైర్ ఔట్ గా ప్రకటించాల్సి వచ్చింది. నిజానికి అక్కడే ట్విస్ట్ నెలకొని ఉంది. నిజానికి ఔట్ కాకుండానే కిషన్ మైదానం వీడి వెళ్లడంపై అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా సన్ టీమ్ మేనేజ్మెంట్ కు నోటమాట రాలేదు. రీప్లేలో బంతి అటు బ్యాట్ కు గానీ, ఇటు ప్యాడ్ కు గానీ తగల్లేదని తేలింది. అయితే ఎడ్జ్ కానీ బంతికి క్రీజు నుంచి ఇషాన్ ఎందుకు వెళ్లాడోనని ఎవరికీ అంతు పట్టని మిస్టరీగా తేలింది. ఇక ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయిన దశలో ఉన్న సన్.. ఔట్ కాకుండానే, బాధ్యతారాహిత్యంగా పెవిలియన్ కి వెళ్లిన కిషన్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే టీమ్ నుంచి సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి మ్యాచ్ లో సెంచరీ చేయడం తప్పించి, ఆ తర్వాత ఆడిన మ్యాచ్ ల్లో కిషన్ ఘోరంగా విఫలమయ్యాడు.




దీంతో సన్ కు వరుస పరజాయాలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటన వెనక అంపైర్ల తప్పిదం ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రూల్ బుక్ పరిశీలిస్తే, అంపైర్లు సమయానుకూలంగా ప్రవర్తించ లేదని తెలుస్తోంది. పొరపాటుగా బ్యాటర్ ను ఔట్ గా ప్రకటించి అతను పెవిలియన్ కు వెళ్లిపోతే, అందులో అంపైర్ జోక్యం చేసుకుని వెనక్కి పిలిపించే అధికారం వాళ్లకి ఉంటుందని సమాచారం.

గతవారం ఇదే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రికెల్టన్ ఔటయి పెవిలియన్ కు వెళ్లిపోతే, థర్డ్ అంపైర్ జోక్యం చేసుకుని, అతడిని వెనక్కి పిలిచిన సంఘటన ఉంది. అదే చొరవ ఇషాన్ విషయంలోనూ ప్రదర్శిస్తే బాగుండేది కదా అని ఆరెంజ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇరువురి విషయంలో ఒక్కలా వ్యవహరించలేదని, ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఏదేమైనా అటు ఇషాన్, ఇటు అంపైర్ల తప్పిదంతో సన్ రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ పిచ్ పై చాలెంజింగ్ స్కోరును చేయడంలో విఫలమై, టోర్నీలో ఆరో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఇప్పటి నుంచి ఆడబోయే ఆరు మ్యాచ్ ల్లో నెగ్గితేనే నాకౌట్ కు అర్హత సాధిస్తుంది. లేకపోతే, అంతే సంగతులని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు.

# జట్టులోకి సంజూ శాంసన్ ?

సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజు శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేడని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్లు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోను కూడా సంజూ శాంసన్ తో ఉంచామని తద్వారా అతడినికి చికిత్స జరుగుతోందన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609